## వరంగల్ జాతీయ రహదారిపై భూగర్భవంతెన ఏర్పాటు చేయాలి


ఎంపీకి వినతి పత్రం అందజేస్తున్న ప్రవీణ్‌రావు

**ఘట్‌కేసర్ రూరల్, జూలై 15, ప్రభాత వార్త:** ఘట్‌కేసర్ మండలం అంకుశాపూర్ వద్ద వరంగల్ జాతీయ రహదారిపై భూగర్భవంతెన ఏర్పాటు చేయాలని కోరుతూ స్థానిక పార్లమెంటు సభ్యుడు ఈటల రాజేందర్‌ను బీజేపీ నాయకులు సోమవారం కలిసి వినతి పత్రం అందజేశారు. బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు చలువాది ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు బద్దం నర్సింహారెడ్డితో కలిసి ఎంపీకి వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా రూరల్ అధ్యక్షుడు విక్రం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త



## విద్యార్థులు ఉన్నత చదువులు చదవాలి


కీసరలో అమ్మ మాట-అంగన్‌వాడీ బాట ర్యాలీలో పాల్గొన్న మండల ప్రత్యేకాధికారి పూర్ణిమ

**కీసర, జూలై15, ప్రభాతవార్త:** విద్యార్థులు ఉన్నత చదువులు చదవాలని మండల ప్రత్యేకాధికారి పూర్ణిమ అన్నారు. సోమవారం మండల కేంద్రమైన కీసరలో "అమ్మ మాట-అంగన్‌వాడీ" బాట ర్యాలీ కార్యక్ర మంలో ఆమె ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు ప్రభుత్వం ఉచితంగా పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాలు, నాణ్యమైన ఉచిత భోజనం కూడా పెడు తున్నారని అన్నారు. విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చదివి ఉన్నత శిఖరాలను అధిరో హించా లని పేర్కొన్నారు. ఎంపిడిఓ గ్యామ, కాంగ్రెస్ నాయకురాలు బెలిదే వసంత, అంగన్ వాడీ టీచర్ సరిత, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.


ప్రజావాణిలో ఫిర్యాదులు స్వీకరిస్తున్న కలెక్టర్ ప్రతీక్ జైన్

## ప్రజావాణి ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ప్రభాతవార్త :** ప్రజావాణి ఫిర్యాదులను పెండింగ్ ఉంచకుండా తక్షణమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులకు ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశం హాలు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రధానంగా విద్య, వైద్య, బిసి, గిరిజన సంక్షేమం, విద్యుత్, పంచాయతీ, ఫించన్లు, మున్సిపాలిటీ, ధరణి, మైన్స్, భూ సర్వే తదితర అంశాలకు సంబంధించి 84 ఫిర్యాదులు వచ్చాయని ఈ ఫిర్యాదులను ఆయా శాఖఅధికారులకు అందజేస్తూ ప్రజావాణి ద్వారా స్వీకరించిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ప్రజావాణితో పాటు ముఖ్యమంత్రి కార్యాలయం నుండి వచ్చిన ఫిర్యాదులకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలని అన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సుధీర్, రెవెన్యూ అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, ట్రిని కలెక్టర్ ఉమా హారతి, ఆర్‌డిఓ వాసు చంద్ర, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కారు ఢీకొని వ్యక్తి దుర్మరణం

**ఘట్‌కేసర్ రూరల్, జూలై 15, ప్రభాత వార్త:** రోడ్డు దాటుతున్న వ్యక్తిని కారు ఢీకొట్టగా తీవ్రగాయాలతో ఆస్పత్రిలో చేరి చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన పోచారం ఐటీ కారిడార్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఈ సంఘటన ఆదివారం సాయంత్రం జరిగింది. సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. అన్నోజిగూడ రాజీవ్ గృహకల్ప కాలనీకి చెందిన బి. గిరిబాబు ( 38 ) ఎన్‌టీపీసీ చౌరాస్తా వద్ద సెల్‌ఫోన్ మాటాడుతూ రోడ్డుదాటుతుండగా ఘట్‌కేసర్ వైపు నుండి నగరం వైపు వెళ్తున్న కారు ఢీ కొట్టింది. దీంతో రోడ్డు ప్రక్కన అల్లంతా దూరాన ఏగిరిపడిన గిరిబాబుకు తీవ్రంగా గాయలైనాయి. దీంతో స్థానికుల సహాయంతో నగరంలోని గాంధీ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ సోమవారం తెల్లవారుజామున మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మృతదేహానికి పోస్టుమార్టం జరిపించిన అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోచారం ఐటీ కారిడార్ పోలీసులు తెలిపారు.

## రైతులకు శాపంగా మారిన కాంగ్రెస్ ప్రభుత్వం

### బిజెపి జిల్లా అధ్యక్షులు బొక్క నర్సింహ్మారెడ్డి.

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదరాబాద్, జులై 15 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలతో రైతులకు శాపంగా మారిందని బిజెపి జిల్లా అధ్యక్షులు బొక్క నర్సింహ్మారెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ప్రచారంలో అధికారంలోకి రావాలని అబద్ధపు ప్రచారాలతో అమలు కాని హామీలను ఇచ్చి రైతులను మోసం చేసిందని, ఇప్పుడు అధికారంలోకి వచ్చాక మార్గదర్శకాల పేరుతో రైతులను మరోసారి మోసం చేస్తుందని అన్నారు. సోమవారం విడుదల చేసిన రుణమాఫీ మార్గదర్శకాలలో ఆహార భద్రత కార్డును (రేషన్ కార్డు) తప్పని సరిగా చేయడం దుర్మార్గమన్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం, గతంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం రేషన్ కార్డులు జారీ చేయకుండా ఇప్పుడు రేషన్ కార్డును తప్పని సరి చేయడం, రైతును నిర్ణయించడానికి రేషన్ కార్డును ప్రమాణికం కావని గతంలో చెప్పిన రేవంత్‌రెడ్డి ఇలాంటి మోసపూరిత మార్గదర్శకాలతో రైతులను ఇబ్బంది పెట్టడాన్ని తీవ్రంగా ఖండించారు. రెండు లక్షలకు మించిన రుణంలో పైబడి ఉన్న రుణాన్ని బ్యాంకుకు ముందుగా చెల్లించి తరువాత అర్హతనిబట్టి రెండు లక్షల రుణమాఫీ చేయడం ఎంత వరకు సమంజసం అన్ని ఇలాంటి రైతు వ్యతిరేక విధానాలను అవలంభిస్తే కచ్చితంగా ప్రభుత్వానికి తగిన బుద్ది చెప్తామని, రుణమాఫీ మార్గదర్శకాలను వెంటనే సమరించాలని ఆయన డిమాండ్ చేశారు.

## తెలంగాణ ప్రభుత్వ పెన్షనర్ల ధర్నా

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూలై 15, ప్రభాతవార్త**

తెలంగాణ ప్రభుత్వ పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ రిటైర్డ్ అధికారులు (పెన్షనర్లు) ధర్నా చేశారు. సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ వద్ద రాష్ట్ర జెఎసి పిలుపు మేరకు కలెక్టరేట్ వద్ద ప్రభుత్వ పెన్షనర్లు నల్ల బ్యార్జీలు ధరించి నిరసలు తెలిపి ప్రభుత్వం సమస్యలు పరిష్కరించాలంటూ ధర్నా చేశారు. 33సంఘాలతో కలిసి సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ పెన్షనర్ల జెఎసి ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తున్నామన్నారు. రాష్ట్రంలోని పెన్షనర్ల సంఘాలను ఏకం చేసి సమిష్టిగా పోరాడుతున్నామన్నారు. రాష్ట్ర జెఎసి పిలుపు మేరకు మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ వద్ద రిటైర్డ్ అధికారులు జెఎసి ఆధ్వర్యంలో నల్లబ్యార్జీలు ధరించి నినాదా లు చేస్తూ బ్యానర్‌తో కలెక్టరేట్ లోపలి వరకు చేరుకుని జిల్లా కలెక్టర్ గౌతమ్‌కు వినతిపత్రాన్ని అందజేశారు.

## గ్రామీణ రోడ్లలకు పెద్దపీట: ఎమ్మెల్యే

**జిల్లెడు చౌదరిగూడ, జూలై 15,(ప్రభాతవార్త):** కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలలో గల రోడ్లకు పెద్దపీట వేస్తుందని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. సోమవారం జిల్లెడు చౌదరిగూడ మండలంలోని లాల్‌పహాడ్ నుంచి కంకల్ వరకు 14.70కోట్లతో బీటి రోడ్డు ఏర్పాటు కోసం నిధులు మంజూరు చేశారు. ఈ పనులను ఎమ్మెల్యే కొబ్బరికాయ కొట్టి ప్రారంబించారు. పిఎసిఎస్ చైర్మన్ ధామోదర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చలివేంద్రంపల్లి రాజు, బిసి సెల్ తాలుక అధ్యక్షుడు చంద్రశేఖర్, సత్యనారాయణరెడ్డి, అంజనేయులు, సయ్యద్ సాధిక్, నర్సింహులు, రాంచంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

# బోడుప్పల్ మేయర్‌గా అజయ్ యాదవ్, డిప్యూటీ మేయర్‌గా స్రవంతి ఎన్నిక


బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్‌గా ఎన్నికైన తోటకూర అజయ్, డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతిలను సన్మానిస్తున్న మాజీ ఎమ్మెల్యేలు మైనంపల్లి హనుమంతరావు, సుధీర్‌రెడ్డి తదితరులు

**బోడుప్పల్, జులై 15 (ప్రభాతవార్త) :** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్‌నూతన మేయర్‌గా తోటకూర అజయ్ యాదవ్, డిప్యూటీ మేయర్‌గా కొత్త స్రవంతి కిషోర్‌గౌడ్‌లు ఎన్నికయ్యారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అధికారులు నూతన మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నిక ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ప్రత్యేక సమావేశానికి మాజరైన మెజారిటీ కార్పోరేటర్లు మేయర్‌గా తోటకూర అజయ్‌యాదవ్‌ను, డిప్యూటీ మేయర్‌గా కొత్త స్రవంతి కిషోర్‌గౌడ్‌ను ఎన్నుకున్నారు. మేయర్‌గా ఎన్నికైన అనంతరం అజయ్ యాదవ్ మాట్లాడుతూ బోడుప్పల్ నగరంలో ప్రణాళికా బద్ధంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతామని తెలిపారు. స్థానిక ప్రజల అవసరాల మేరకు పనులు చేపట్టి, సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు. నూతన మేయర్‌గా ఎన్నికైన అజయ్ యాదవ్, డిప్యూటీ మేయర్ స్రవంతిగౌడ్ కాంగ్రెస్ పార్టీ తరపున నిర్వహించిన భారీ ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుదీర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ అసెంబ్లీ ఇంచార్జి తోటకూరి వజ్రేష్ యాదవ్ తదితరులు మేయర్, డిప్యూటీ మేయర్లను ఘనంగా సన్మాణించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వానికి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు రెండు కళ్లని అన్నారు. నూతన మేయర్, డిప్యూటీ మేయర్, కార్పోరేటర్లు నగర అభివృద్ధికి కృషి చేయాలని వారు సూచించారు.

### కార్పొరేషన్ చైర్మన్‌ను కలిసిన శ్రీనివాస్‌రెడ్డి


కార్పొరేషన్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన అజయ్ యదవ్‌కు శుభాకాంక్షలు తెలిపిన ముప్పు శ్రీనివాస్‌రెడ్డి

**కీసర, జులై15, ప్రభాతవార్త:** బోడుప్పల్ కార్పొరేషన్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన తోటకూర అజయ్ యాదవ్‌ని సోమవారం నాగారం మున్సిపల్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్‌రెడ్డి ఆయన ప్రమాణ స్వీకారానికి హాజరై శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ముప్పు శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ రానున్న రోజుల్లో బోడుప్పల్ కార్పొరేషన్‌లో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని ఆ భగవంతున్ని కోరుకుంటున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు కిల్లారి శ్రీనివాస్ యాదవ్, నాయకులు మామిళ్ల శేఖర్ యాదవ్, షేక్ గౌస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ హామీలు అమలు చేయాలి

## జీఓ 10ని రద్దు చేసి సమస్యలను పరిష్కరించాలి : అంగన్‌వాడీ టీచర్ల


కడా ప్రత్యేకాధికారికి వినతిపత్రాన్ని అందిస్తున్న అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు

**కొడంగల్, జూలై 15ప్రభాతవార్త** అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లలకు గత ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేస్తు కాంగ్రెస్ ప్రభుత్వం తన మెనిఫేస్టోలో పెట్టిన హామీలను అమలు చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాద్యక్షులు బుస్స చంద్రయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం అంగన్‌వాడీ టీచర్లు, హ్లెపర్లతో కలిసి స్థానిక కడా ప్రత్యేకాధికారి వెంకటరెడ్డికి వివిధ డిమాండ్‌లతో కూడిన వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు తెలంగాణా రాష్ట్రంలో అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ సమస్యల పరిష్కారం కోసం పోరాటాలను ఉదృతం చేస్తామన్నారు. జీఓ నెం. 10నిరద్దు చేస్తు రిటైర్మెంట్ బెనిఫిట్స్ టీచర్లకు రూ. 2లక్షలు, హెల్పర్లకు రూ. 1లక్షకు పెంచుతు పున్షన్, వీఆర్ఎస్ సౌకర్యం కకల్పిస్తు కొత్త జీవో జారీ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే హెల్పర్లకు పాత పద్దతిలో ప్రమోషన్ సౌకర్యం కల్పిస్తు అంగన్‌వాడీ ఉద్యోగులను పర్మినెంట్ చేస్తు కనీస వేతనం రూ. 26,000 అందిం చాలన్నారు. అలాగే ఇఎస్ఐ ఉద్యోగ భద్రత, 24 రోజుల సమ్మెకాలం వేతనం అందజేయడంతో పాటు ప్రతినెల 5వ తేదీలోపు వేతనాలను అందించా లన్నారు. ఐసీడిఎస్‌లో ఆన్‌లైన్ యాప్‌లన్నింటిని రద్దు చేయడం తదితర 20 డిమాండ్‌ల పరిష్కరించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం కడా అధికారికి వినతిపత్రాన్ని అందించారు. కార్యక్రమంలో నారా యణపేట్ జిల్లా నాయకులు బి. జోషి, అంగన్‌వాడీ జిల్లా కార్యదర్శి శశికళ, నాయకులు నర్సింగమ్మ, పద్మ, అనురాధ, సంగీతలతో పాటు కొడంగల్, మద్దూర్, కోస్గీ మండలాలకు చెందిన అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు తదితరులు పాల్గొన్నారు.

### అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లకు రూ.26వేలు ఇవ్వాలి

**తాండూరు టౌన్ జూలై15, ప్రభాతవార్త :** అంగన్‌వాడీ టీచరు, హెల్పర్లకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం సిఐటియు తాండూర్ అంగవాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్టు కమిటీ ఆధ్వర్యంలో తాండూరు ఎమ్మెల్యే ఇంటి ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ మాట్లాడుతూ.... కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు అంగన్‌వాడీ టీచర్ అండర్ హెల్పర్స్‌కి ఇచ్చిన హామీలను అమలు చేయాలని అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ రిటర్మెంట్ బెనిఫిట్స్ ఆయకు 2లక్షలు రూపాయలు టీచర్‌కి 3లక్షల రూపాయలు ఇయ్యాలని ప్రమాద బీమా సౌకర్యం 10లక్షల రూపాయలు ఇవ్వాలని జీవో నెంబర్ 10వేంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అంగన్‌వాడీ టీచర్స్ హెల్పర్స్‌కి ఇచ్చిన హామీలను అమలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్‌కి కనీసం వేతనం 26వేల రూపాయలు ఇవ్వాలని ఇఎస్ఐ పిఎఫ్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. లేకపోతే పెద్ద ఎత్తున అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ ఆధ్వర్యంలో పోరాటం మరింత ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బుగ్గప్ప, సంఘం అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ ప్రాజెక్టు కార్యదరినశ బేబి భాగ్యలక్ష్మి జయంతి శశికళ అరుణ, లలిత కల్పన, సరస్వతి, మణిమాల సంధ్య, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.


ధర్నా నిర్వహిస్తున్న సిఐటియు నాయకులు, అంగన్‌వాడీ టీచర్లు


మున్సిపల్ కమీషనర్‌కు వినతిపత్ర ం ఇస్తున్న బిజెపి అధ్యక్షులు హనుమాన్ తదితరులు

## పట్టణంలో సమస్యలు పరిష్కరించాలి

**ఘట్‌కేసర్, జూలై 15, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ పురపాలక సంఘం పరిధిలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని బిజెపి నాయకులు సోమవారం మున్సిపల్ కమీషనర్ ఎండి. సాబేర్‌ఆలీకి వినతిపత్ర ం అందజేశారు. ఈమేరకు బిజెపి మున్సిపల్ అధ్యక్షులు విప్పర్ల హనుమాన్ ఆధ్వర్యంలో నాయకులు మున్సిపల్ కార్యాలయానికి వెళ్లి కమీషనర్‌కు వినతిపత్రం అందజేశారు. పట్టణంలో రోడ్లు గుంతలు పడి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, బస్తీలలో వీధికుక్కల స్వైరవిహారంతో ప్రాణసంకటంగా మారిందని తెలిపారు. ఆర్‌ఓబీ నిర్మాణ స్థలంలో ఇరువైపులా రోడ్డు సరిగా లేదని వాహనాలకు వీలుగా చేయాలని, రోడ్డు డైవర్షన్, ప్రధాన రహదారికి ఫుట్‌పాత్‌ల నిర్మాణం లేక పాదచారులు అవస్థలు పడుతున్నిరని పేర్కొన్నారు. పలు కాలనీల్లో వీధిదీపాలు లేవని ఉన్న చోట్ల నిర్వహణ, మర్మత్తులు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. పట్టణంలో ప్రజాలు ఎదురొ ్కంటున్న పలు సమస్యలను పరిశీలించి పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కంభం లక్ష్మారెడ్డి, సీబీఎఫ్‌సీ సభ్యులు కొమ్మిడి మహిపాల్‌రెడ్డి, నాయకులు సోమసాని రమేష్, చుక్కల రవిశంకర్, మంగు రాధిక, మడిపడిగె వీరేశం, మెడబోయిన నరేష్, మంగు శ్రీనివాస్, మధుసూధన్‌రెడ్డి, విక్రాంత్‌రెడ్డి, సుమిత్, గుండ్ల సిద్దార్థ, పవన్, ఉదయ్, అనిల్, మణిదీప్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు డబుల్ బెడ్ రూం ఇళ్లు కేటాయించాలి


జిల్లా కలెక్టర్‌కి వినతి పత్రం అందజేస్తున్న మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి

**కీసర, జులై15, ప్రభాతవార్త:** నిరుపేదలకు డబుల్ బెడ్ రూం ఇండ్లు కేటాయించాలని నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి సోమవారం జిల్లా కలెక్టర్‌కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని రాంపల్లి గ్రామంలోని సర్వే నంబరు 258లో గల 52 ఎకరాల ప్రభుత్వ భూమిని రాంపల్లి గ్రామంలోని "పని =పాటలోళ్లు" అనగా చాకలి, మంగళి, కుమ్మరి, కమ్మరి, వడ్డెర, మాల, మాదిగ, వడ్రంగి మొదలగు కుల కృత్తుల వారు వారి తాత ముత్తాతల కాలం నుండి ఎన్నో ఎండ్లుగా వర్షాకాలం పంటలు వేసుకుని జీవనం సాగిస్తున్నారన్నారు. వీరికి ఎటువంటి వ్యవసాయ భూమిగాని, ఆస్తిపాస్తులు గాని లేనటువంటి నిరుపేదలు అట్టి భూమికి ఎన్నో సంవత్సరాలుగా భూమి సిస్తు కూడా చెల్లించారన్నారు. కానీ గత తెలంగాణ ప్రభుత్వం డబుల్ బెడ్ రూంల ఇళ్లకు 2017లో అట్టి భూమిని బలవంతంగా ఆధీనంలోకి తీసుకుని డబుల్ బెడ్‌రూంల ఇళ్లను నిర్మాణం చేయడం జరిగిందన్నారు. అట్టి శంకుస్థాపన సమయంలో గ్రామ ప్రజల కోరిక మేరకు మాజీ పట్టణాభివృద్ధి శాఖ మంత్రి కేటీఆర్ రాంపల్లి పేద ప్రజలకు, స్థానికులకు 10 శాతం ఇళ్లను కేటాయిస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. కానీ అట్టి ఇళ్లను స్థానికులకు ఇవ్వకుండా స్థానికేతరులకు కేటాయించడం జరిగిందన్నారు. దీంతో "పని పాటలోళ్లు" పేద ప్రజలు హై కోర్టును ఆశ్రయించగా స్థానికులకు 10 శాతం జిఓఎంఎస్ ప్రకారం ఇండ్లను కేటాయించాలని ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందన్నారు. కావున పేద ప్రజలను కరుణించి 10 శాతం ఇండ్లను స్థానికులకు కేటాయించేటట్లు తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బిజ్జ శ్రీనివాస్‌గౌడ్, మున్సిపల్ బిజెపి పార్టీ అధ్యక్షులు వేణుగోపాల్, మాజీ జడ్పిటిసి సురేష్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి : కలెక్టర్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూలై 15, ప్రభాతవార్త** ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారులు వాటిని పరిశీలించి పరిష్కరించాలని మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ ఆదేశించారు. సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని ప్రజావాణి హాల్‌లో ప్రజల నుంచి దరఖాస్తులను కలెక్టర్, అదనపు కలెక్టర్, డిఆర్‌ఓ స్వీకరించారు. జిల్లా వ్యాప్తంగ వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు ప్రజావాణిలో దరఖాస్తులు చేసుకున్నారు. కలెక్టరేట్‌లోని జరిగిన ప్రజావాణిలో 80మంది దరఖాస్తులు, ఫిర్యాదులు, వినతులు చేసుకున్నట్లు కలెక్టర్ గౌతమ్ పేర్కొన్నారు. సమస్యలను పరిష్కరించాలని ప్రజావాణిలో ప్రజలు ఆశలతో దరఖాస్తులు చేసుకుంటారని వాటిని పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, డిఆర్‌ఓ హరిప్రియ, పలువురు జిల్లా సంబంధిత అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యారంగానికి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పెద్దపీట : ఎమ్మెల్యే

**కడ్తాల్, జులై 15 ప్రభాతవార్త :** విద్యారంగానికి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. మండల కేంద్రంలో రూ. 3.50 కోట్ల వ్యయంతో నిర్మించిన కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఆయన సోమవారం పరిశీలించారు. విద్యాలయాన్ని ఈనెల 17న ప్రారంభించనున్న నేపథ్యంలో ఏర్పాట్లు పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడారు. పాఠశాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, జూపల్లి కృష్ణారావు, ఎంపి మల్లురవి, ముఖ్య అతిథులుగా హాజరు కానున్నారని తెలిపారు. కార్యక్రమంలో డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యాట నరసింహ, డిసిసి కార్యదర్శి బిక్యానాయక్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బిచ్యానాయక్, నాయకులు గూడూరు భాస్కర్‌రెడ్డి, వేణుగోపాల్, లక్ష్మయ్య, చందోజీ పాల్గొన్నారు.

# మంత్రిని కలిసిన 2008 డిఎస్సీ డిఎడ్ అభ్యర్థులు


వైద్య ఆరోగ్యశాఖ కేబినేట్ మంత్రి, దామోదర రాజ నర్సింహను కలిసి మెమోరండం అందజేసిన డిఎడ్ అభ్యర్థులు

**వికారాబాద్, జూలై 15, ప్రభాతవార్త;** 2008, డిఎస్సీలో క్యాలిఫై అయిన ప్రైవేట్ డిఎడ్ అభ్యర్థులకు న్యాయం చేయాలని ప్రైవేట్ డిఎడ్ అభ్యర్థులు సోమవారం నాడు హైదరాబాద్‌లోని క్యాబినెట్ మినిస్టర్ వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజ నర్సింహను నివాసంలో కలిసి మెమోరండం అందజేశారు. ఈసందర్భంగా అభ్యర్థులు మాట్లాడుతూ. గతంలో డిఎడ్, 2007, 2009, ప్రైవేట్ డిఎడ్ అభ్యర్థులు 2008, డిఎస్సీలో వెలువడిన నోటిఫికేషన్‌లో ప్రభుత్వ డిఎడ్ అభ్యర్థులకు అవకాశం ఇచ్చారు. కానీ ప్రైవేట్ డిఎడ్ అభ్యర్థులకు అవకాశం ఇవ్వాలని అప్పడి కాంగ్రెస్ ప్రభుత్వాని కోరడం జరిగిందని కానీ ప్రభుత్వం తప్పిదం వల్ల ప్రభుత్వ డిఎడ్ అభ్యర్థులకు అవకాశం ఇచ్చారు. కానీ ప్రైవేట్ డిఎడ్ అభ్యర్థులకు 2008, డిఎస్సీలో అవకాశం ఇవ్వలేదని దింతో అభ్యర్థులమంతా కోర్టును అశ్రయించడం జరిగిందన్నారు. దింతో అభ్యర్థులమంతా కోర్టు ఆర్డర్ ద్వారా 2008, డిఎస్సీలో అభ్యర్థులు అందరు పరీక్ష రాయడం జరిగిందన్నారు 2008, డిఎస్సీలో సెలక్షన్ లిస్టు, మెరిట్ లీస్టులో పేర్లు నమోదు అయి ఉన్నాయని ఒరిజినల్ సర్టిఫికేట్స్ కుడా వేరిఫికేషన్ చేయడం జరిగిందని ప్రైవేట్ డిఎడ్ అభ్యర్థులకు కోర్టు ద్వారా సెలక్షన్ అయిన అభ్యర్థులకు ఉద్యోగాలు ఇవ్వకుండా విత్‌ఓల్డ్‌లో పెట్టి అప్పటి ప్రభుత్వం అభ్యర్థులకు అన్యాయం చేసిందని కేబినేట్ మంత్రికి వివరించడం జరిగిందన్నారు. దింతో కోర్టు అర్డర్ ఇచ్చిన అప్పటి ప్రభుత్వం ఉద్యోగాలు ఇవ్వకుండా మాకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. 2008, డిఎస్సీలో కోర్టు ద్వారా పరీక్షలు రాసిన అభ్యర్థులకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన 2008, డిఎస్సీలో అభ్యర్థులకు న్యాయం చేస్తామని ప్రభుత్వం ప్రకటించడంతో ప్రైవేట్ డిఎడ్ అభ్యర్థులకు ఆంద్రప్రదేశ్‌లో కుడా డిఎడ్ అభ్యర్థులకు ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందని కేబినేట్ మంత్రికి వివరించడం జరిగిదన్నారు. దింతో వైద్య ఆరోగ్య శాఖ కేబినేట్ మంత్రి రాజ నర్సింహా ఆంద్రప్రదేశ్ నుంచి ఫైల్ తెప్పించి డిఎడ్ అభ్యర్థులకు కుడా న్యాయం చేయడం జరుగుతుందని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో రఘు, కిశోర్, ప్రవీణ్, రవి, రాంప్రసాద్, అనూష, మంజుల, లత, కవిత, తదితరులు పాల్గొన్నారు,

# ఏం అభివృద్ధి చేయడంకోసం ప్రకాష్‌గౌడ్ పార్టీ మారాడు

### టిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి

**శంషాబాద్, జులై 15 ప్రభాతవార్త :** రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ ఏమి సాధిం చడం కోసం టిఆర్ఎస్‌పార్టీని వీడి కాంగ్రెస్‌లోకి వెళ్లారో ప్రజలకు తెలియజేయాలని టిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి ప్రశ్నించారు. సోమవారం శంషాబాద్‌లోని టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రకాష్‌గౌడ్ వివరిస్తున్న విధానంపై తీవ్రంగా మండిపడ్డారు. రెండుసార్లు ఎమ్మెల్యేగా అవకాశం కల్పించిన టిఆర్ఎస్‌పార్టీని నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిపించిన నియోజకవర్గ ప్రజలను మోసం చేసి అధికార పార్టీలోకి వెళ్లడాన్ని తీవ్రంగా ఖండించారు. కేసిఆర్ హయాంలో నాలుగ వేల కోట్ల రూపాయలతో రాజేం ద్రనగర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేశానని పదేపదే చెప్పుకున్న ప్రకాష్‌గౌడ్ ఇప్పుడు ఏం సాధిం చడం కోసం పార్టీ మారారని ఆయన ప్రశ్నించారు. ప్రకాష్‌గౌడ్ భవిష్యత్తులో రాజేం ద్రనగర్ నియోజ కవర్గాన్నీ ఏ విధంగా అభివృద్ధి చేయాలనుకుంటున్నారో కనీసం ఆయన దగ్గర ప్రణాళిక ఉన్నదా అని ప్రశ్నించారు. ఎంతో కష్టపడి ఆయనను గెలిపిం చిన పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలను వంచించి పార్టీ మారడాన్ని ప్రజలు తీవ్రంగా పరిగణి స్తున్నారని అన్నారు. ఈ సమావేశంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు కొనమొల్ల శ్రీనివాస్ చిన్న గండు రాజేందర్ కూచిరెడ్డి శంకర్ రెడ్డి కూచిరెడ్డి చక్రధర్‌రెడ్డి చలివేంద్రి వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి

## తోపు బండి బాధితురాలికి అండగా కార్పొరేటర్



బాదితురాలని పరామర్శిస్తున్న కార్పోరేటర్ శాంతి సాయిజన్ శేఖర్

**నాచారం, జులై 15 ప్రభాతవార్త:** రాత్రి కురిసిన వర్షపు ముంపు ప్రాంతాల్లో సోమవారం కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్ పర్యటించారు. సమస్యలను స్థానికుల నుంచి అడిగి తెలుసుకున్నారు. వర్షానికి నాచారం పోలీస్ స్టేషన్ వెనుక వైపు ఉన్న రోడ్డులో శిథిలావస్థలో ఉన్న ఓ గోడ కూలిపోయింది. దీంతో గోడ పక్కన పార్క్ చేసిన తోపుడు బండి నలిగిపోయి చిత్తు చిత్తు అయింది. దీంతో విషయంతో తెలుసుకున్న కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్ బాదితురాలైన సునీతతో మాట్లాడి పరామర్శించారు. 12 సంవత్సరాలుగా తోపుడు బండితో జీవనం సాగిస్తున్నారని ఆమెకు కొత్త తోపుడు బండిని తన స్వంత ఖర్చుతో ఇప్పిస్తానని హామినిచ్చారు. మంపు ప్రాంతాల్లో నిలిచిన వర్షపు నీటిని తొలగింపజేయించినట్లు కార్పొరేటర్ తెలిపారు.

## సిసి రోడ్డు పనులు ప్రారంభం



**అత్తాపూర్ జూలై15,ప్రభాతవార్త :** రాజేంద్రనగర్ మండల పరిధిలోని బాబుల్ రెడ్డి నగర్ శ్రీ పోచమ్మ తల్లి దేవాలయంలో రోడ్డు ,విద్యుత్తు దీపాలు లేక భక్తులు,కాలనీ వాసులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కమిటీ సభ్యులు డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు.వెంటనే స్పందించిన కార్పొరేటర్ ఇచ్చిన హామీ ప్రకారం బాబుల్ రెడ్డి నగర్ శ్రీపోచమ్మ తల్లి దేవాలయం వద్ద సిసి రోడ్డు, సెంట్రింగ్ పనులు సోమవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా దేవాలయ కమిటీ సభ్యులు రమేష్ రెడ్డి,సెంట్రింగ్ శంకర్ శేఖర్, కాలనీవాసులు కార్పొరేటర్ ధన్యవాదాలు తెలియజేశారు.

## సమస్యల పరిష్కారానికే ప్రజావాణి -డిసి రవి కుమార్



**అత్తాపూర్ జూలై15,ప్రభాతవార్త :** సమస్యల పరిష్కారానికి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని రాజేంద్రనగర్ జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ రవి కుమార్ పేర్కొన్నారు.సోమవారం రాజేంద్రనగర్ సర్కిల్‌లోని జిహెచ్ఎంసి కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో పలువురి నుండి 4 ఫిర్యాదులను డిసి రవి కుమార్ స్వీకరించారు.ఈ సందర్భంగా డిసి మాట్లాడుతూ....రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని ఎవైనా సమస్యలు వెంటనే ప్రజావాణి ద్వారా తమ సమస్యను పరిష్కరించుకోవాలని తెలిపారు.ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని అన్నారు.ప్రతి ఒక్కరూ ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## బోనాల చెక్కులు పంపిణీ

**అల్వాల్, జూలై 15 ప్రభాతవార్త:**
ఆలయ కమిటీలకు బోనాలు చెక్కులను ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సోమవారం అందించారు. అల్వాల్, మచ్చబొల్లారం కార్పొరేటర్లు శాంతి శ్రీనివాస్ రెడ్డి, సబిత అనీల్ కిషోర్‌లు ఆద్వర్యంలో చెక్కులు పంపిణీ జరిగింది. తెలంగాణాకు మణిహారంగా పేర్కొనే బోనాలు ఉత్సవాలు ప్రజలు సుఖ సంతోషాలుతో జరుపుకోవాలని ఎమ్మెల్యే కోరారు. ఆలయాలు వద్ద అవసరమైన వసతులను జిహెచ్ఎంసి పరంగా కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నేతలు అనీల్ కిషోర్ ఇతరులు పాల్గొన్నారు.

## ఘనంగా బోనాల ఉత్సవాలు

**యూసుఫ్‌గూడ, జూలై 15, ప్రభాతవార్త :**
తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు అద్దం పట్టే విధంగా బోనాల ఉత్సవాలను ఘనంగా జరుపుకోవడం జరుగుతుందని జిహెచ్ఎంసి మేయర్ గద్వాల విజయలక్ష్మీ అన్నారు. సోమవారం శ్రీవెంకటేశ్వర స్వామి దేవాలయ కళ్యాణ మండపంలో జుబ్లిహిల్స్ నియోజకవర్గంలోని వివిధ డివిజన్‌ల బస్తీల కాలనీలకు చెందిన దేవాలయ కమిటీలకు ప్రభుత్వం తరపున చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు అనీల్‌కుమార్ యాదవ్, జుబ్లిహిల్స్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్‌చార్జ్ మహ్మద్ హజారుద్దీన్, రహ్మత్‌నగర్ కార్పోరేటర్ సిఎన్‌రెడ్డి, గ్రేటర్ మాజీ ఉపమేయర్ బాబాఫసియుద్దీన్ సతీమణి హబీబా సుల్తానా, సోమాజిగూడ కార్పోరేటర్ వనం సంగీత, ఖైరతాబాద్ తహశీల్దార్ నజీరుద్దీన్, ఆర్.ఐ కిరణ్‌రాజ్ వివిధ ప్రాంతాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### బల్కంపేట్ అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు

**కెపిహెచ్‌బి కాలనీ, జూలై 15, ప్రభాతవార్త**
బల్కంపేట ఎల్లమ్మ దేవాలయం ఆలయంలో ఎమ్మెల్సీ కుర్మయ్యగారి నవీన్‌రావు, కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావులు సోమవారం ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం ఆలయ కమిటీ నిర్వాహకులు ఎమ్మెల్సీ ఎమ్మెల్యేలను శాలువాతో ఘనంగా సత్కరించారు.

### జనసేన పార్టీ జెండాలో శ్రీచక్ర యంత్రాన్ని పెట్టడం అన్యాయం

-ప్రముఖ ఆధ్యాత్మికవేత్త కమల సంతోష్ కుమార్

**చిక్కడపల్లి, జూలై 15 ప్రభాతవార్త:** పరబ్రహ్మస్వరూపం అయినటువంటి ఆదిపరాశక్తి అమ్మవారి శ్రీచక్ర యంత్రాన్ని జనసేన పార్టీ తన జెండాకు ఉపయోగించడం అన్యాయమని, ఇది అమ్మవారి హైందవ ధర్మాన్ని అవమానించడమేనని ప్రముఖ ఆధ్యాత్మికవేత్త కమల సంతోష్‌కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య పార్కులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజకీయాలకు అమ్మవారి చిహ్నాన్ని ఉపయోగించడం హింధూ ధర్మాన్ని తుంగలో తొక్కడమేనని అన్నారు. చట్టానికి వ్యతిరేకంగా కొందరు రాజకీయ నాయకులు వారి ఎదుగుదలకు అమ్మవారి స్వరూపమైనటువంటి శ్రీచక్ర యంత్రంతో రాజకీయాలు చేస్తూ అమ్మవారిని అగౌరవ పరుస్తున్నారని విమర్శించారు. ఈ చిహ్నాన్ని అనుమతించిన రాష్ట్ర, కేంద్ర ఎన్నికల కమిషన్ అధికారులు బాధ్యత వహించాలని, ఈవిషయంలో రాష్ట్ర డీజీపీకి ఫిర్యాదు చేసినట్లు వివరించారు. పార్టీ జెండా పైన అమ్మవారి శ్రీచక్రాన్ని పెట్టడం సనాతన ధర్మాన్ని అవమానించడమేనన్నారు. ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ పునరాలోచించి శ్రీచక్రయంత్రాన్ని తన జెండాను ఉపసంహరించుకోవాలని హెచ్చరించారు. ఎపి సిఎం చంద్రబాబునాయుడు, హోంమంత్రి వంగలపుడి అనితలకు కూడా ఫిర్యాదు చేస్తామన్నారు.

## వర్షాకాలంలో అంటు వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి : నాగపూర్ణ



వర్షాకాలంలో అంటు వ్యాధుల పట్ల తీసుకుంటున్న చర్యల గురించి మాట్లాడుతున్న నార్సింగి మున్సిపల్ ఛైర్ పర్సన్ నాగపూర్ణ శ్రీనివాస్.

**నార్సింగి, జూలై 15 ప్రభాతవార్త :**
వర్షాకాలంలో వేగంగా విస్తరించే అంటు వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని నార్సింగి మున్సిపల్ ఛైర్ పర్సన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్ పేర్కొన్నారు. సోమవారం నార్సింగి మున్సిపల్ కార్యాలయంలో కమీషనర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి, ఇతర శాఖల అధికారులతో కలిసి ఆమె అంటు వ్యాధుల పట్ల అనుసరించాల్సిన పద్ధతుల పట్ల చర్చించారు. వరదలు వచ్చినప్పుడు మ్యాన్‌హోళ్లు తీయ వద్దని, ఒకవేళ తీయాల్సి వస్తే అక్కడే పారిశుద్య సిబ్బంది ఉండాలని, వరద తగ్గిన తరువాత తెరిచిన మ్యాన్‌హోళ్లను మూసి ఇంటికి వెళ్లాలని తెలిపారు. ఒకవేళ తెరిచిన మ్యాన్‌హోళ్ల వలన ఎవరైనా ఇబ్బందులు పడితే అక్కడ విధుల్లో ఉన్న కార్మికుడిపై చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు వెనుకాడబోమని తెలిపారు. అవసరమైన ప్రాంతాలలో బ్లీచింగ్ పౌడర్లు చల్లాలని, దోమల నివారణ కోసం ఫాగింగ్ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజలు సైతం తమ ఇళ్లు, ఇంటి పరిసరాలలో నీరు, చెత్త నిలువ ఉండకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అంటు వ్యాధులు వచ్చిన తరువాత అవస్థలు పడేకన్నా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవడం ఉత్తమమని తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

### మౌలిక వసతుల కల్పనకు అహర్నిశలు కష్టపడుతున్నా : తలారి చంద్రశేఖర్

**నార్సింగి, జూలై 15 ప్రభాతవార్త :** మౌళిక వసతుల కల్పనకు అహర్నిషలు కష్టపడుతున్నానని బండ్లగూడ కార్పోరేషన్ ఒకటో వార్డు కార్పోరేటర్ తలారి చంద్రశేఖర్ పేర్కొన్నారు. సోమవారం ఒకటో వార్డులోని ఇందిరమ్మ కాలనీలో రూ.34.లక్షల వ్యయంతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రజలకిచ్చిన ప్రతీ హామీని చేతల్లో చేసి చూపిస్తున్నానని తెలిపారు. ముఖ్యంగా మౌళిక వసతులైన తాగునీరు, డ్రైనేజి, వీధి దీపాలు, సీసీ రోడ్లు వంటి వాటికి అధిక ప్రాధాన్యతనిచ్చి వేగంగా పూర్తి చేస్తున్నామన్నారు. ఇందిరమ్మ కాలనీలో రెక్కాడితే గాని డొక్కాడని నిరుపేద ప్రజలే అధికంగా ఉంటున్నారని, రెండు దశాబ్దాల నుంచి ఇక్కడ ఏ నాయకుడు సీసీ రోడ్లు వేయలేదని, తొలి సారిగా ఇప్పుడు సీసీ రోడ్లు వేయిస్తున్నామని స్పష్టం చేశారు. ఇందిరమ్మ కాలనీ అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తానని చంద్రశేఖర్ స్పష్టం చేశారు. డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డికు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కాలనీ అధ్యక్షులు ధన్నాడ లక్ష్మణ్, కాలనీ వాసులు కృష్ణ సాగర్, అజ్జు, రామ్‌రెడ్డి, సాయి తదితరులు పాల్గొన్నారు.

### గీత కార్మికులకు కాటమయ్య కిట్లు పంపిణీ చేయడం అభినందనీయం

**చిక్కడపల్లి, జూలై 15 ప్రభాతవార్త:** కల్లుగీత వృత్తిలో ప్రమాద నివారణకు సేఫ్టీ మోకులు గీత కార్మికులకు పంపిణీ చేయడం అభినందనీయమని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు మేకపోతుల వెంకటరమణ, బెల్లంకొండ వెంకటేశ్వర్లు అన్నారు. ఈ సందర్భంగా సిఎం రేవంత్‌రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కల్లుగీత వృత్తిలో సంవత్సరానికి 500మందికిపైగా చనిపోవడం, వికలాంగులవడం జరుగుతోందని, వీటి నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని గత అనేక సంవత్సరాలుగా కల్లుగీత కార్మిక సంఘం ప్రభుత్వాల దృష్టికి తెస్తున్న విషయం తెలిసిందే. 2022 అక్టోబరు 21న కల్లుగీ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభల సందర్భంగా యాదగిరిగుట్టలో బీసీ సంక్షేమ శాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం చొరవతో రూపొందించిన సేఫ్టీమోకు డెమో ఇప్పించడం జరిగిందని, కల్లుగీత కార్మిక సంఘం చేసిన పలు సూచనలతో రూపుదిద్దుకొన్న సేఫ్టీమోకులు జూలై 14న లష్కర్‌గూడలో సిఎం రేవంత్‌రెడ్డి పరిశీలించి వాటిని పంపిణీ చేసినందుకు రాష్ట్ర కమిటీ తరపున అభినందించారు. అందకు కృషి చేసి బీసీ సంక్షేమ శాఖ ముఖ్యకార్యదర్శి బుర్ర వెంకటేశం, మంత్రి పొన్నం ప్రభాకర్, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుకు, టాడీ కార్పొరేషన్ అధికారులకు ధన్యవాదాలు తెలిపారు.వీటిని రాష్ట్రంలోని గీత కార్మికులందరికి ఉచితంగా ఇవ్వాలని, ఇప్పటికే పడి చనిపోయిన వారి కుటుంబాలకు, వికలాంగులకు ఇవ్వాల్సిన ఎక్స్‌గ్రేషియా వెంటనే ఇవ్వాలని కోరారు.

# బయోడైవర్స్ ఫ్లైఓవర్ మీద మరో రోడ్డు ప్రమాదం...

-ద్విచక్రవాహనదారుడిని ఢీకొట్టిన గుర్తు తెలియని వాహనం

-ఫ్లైఓవర్ మీద నుంచి కింద పడి వ్యక్తి మృతి



బయోడైవర్సిటీ ఫ్లైఓవర్ మీద ప్రమాదానికి గురైన సుబ్బారావు వాహనం

**గచ్చిబౌలి, జూలై 15 ప్రభాతవార్త**
బయోడైవర్‌సిటీ మరో రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఫ్లైఓవర్ మీద నుంచి వెళ్తున్న ఓ ద్విచక్రవాహనదారుడిని గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో ద్విచక్రవాహన దారుడు ఫ్లైఓవర్ మీద నుంచి కింద ఉన్న రోడ్డు మీద పడి తీవ్ర గాయాలతో మృతిచెందాడు. సోమవారం తెల్లవారు జామున ఈ ఘటన చోటుచేసుకుంది. బయోడైవర్‌సిటీ ఫ్లైఓవర్ ప్రారంభించిన నాటి నుంచి తరచూ ప్రమాదాలతో రక్తమోడుతోంది. పోలీసులు ఎన్ని రక్షణ చర్యలు తీసుకున్నా ప్రమాదాలను నివారించలేకపోతున్నారు. తాజా ఘటనలో ద్విచక్రవాహనం మీద ఐటి కారిడార్‌లో టిఫిన్లు అమ్ముకునే వ్యాపారి మృతిచెందడం విషాదాన్ని నింపింది. రాయదుర్గం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు పోలీసుల కథనం ప్రకారం... ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కాకినాడకు చెందిన సుబ్బారావు(38) తన భార్య, ఇద్దరు కుమారులతో కలిసి నగరానికి వలస వచ్చాడు. రాయదుర్గంలోని హుస్సేనీషావలిలో గల ఎంఎస్ కన్వెన్షన్ సమీపంలో నివాసం ఉంటూ ఐటి కారిడార్ పరిధిలో తన టివిఎస్ ఎక్సెల్ వాహనం మీద టిఫిన్లు అమ్ముతూ జీవనం సాగిస్తున్నాడు. ప్రతిరోజు రాయదుర్గం నుంచి కూకట్‌పల్లి కైత్లాపూర్‌లోని క్రికెట్ గ్రౌండ్ వద్దకు తన వాహనం మీద వచ్చి, టిఫిన్లు అమ్మి తిరిగి ఇంటికి వెళ్లిపోతాడు. అదే క్రమంలో సోమవారం తెల్లవారుజామున సైతం తన టివిఎస్ ఎక్సెల్ మీద టిఫిన్స్ తీసుకొని రాయదుర్గంలోని ఇంటి నుంచి కూకట్‌పల్లికి బయలుదేరాడు. మార్గమధ్యలో గచ్చిబౌలి బయోడైవర్‌సిటీ ఫ్లైఓవర్ మీదుగా హైటెక్‌సిటీ వైపు వెళ్తుండగా, ఉదయం 5.30 ప్రాంతంలో వెనుక నుంచి వేగంగా వచ్చిన గుర్తు తెలియని వాహనం సుబ్బారావు ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టింది. ప్రమాదం దాటికి ద్విచక్రవాహనం కిందపడిపోగా, సుబ్బారావు ఫ్లైఓవర్ మీద నుంచి ఎగిరి కింద ఉన్న రహదారి మీద పడిపోయాడు. ఈ ప్రమాదంలో తీవ్ర గాయాలైన సుబ్బారావు అక్కడికక్కడే మృతిచెందాడు. సమాచారం అందుకున్న రాయదుర్గం పోలీసులు సంఘటనా స్థలికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించి, కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

## విద్యాశాఖ మంత్రిని నియమించి.. విద్యాహక్కు చట్టం అమలు చేయాలి

-బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు వేముల రామకృష్ణ



విద్యార్థులతో కలిసి మాట్లాడుతున్న వేముల రామకృష్ణ తదితరులు

**హైదరాబాద్,జూలై 15,ప్రభాతవార్త:**
రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిని నియమించాలని ..అలాగే విద్యాహక్కు చట్టాన్ని అమలు చేయాలని బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు వేముల రామకృష్ణ డిమాండ్ చేశారు. ఈమేరకు సోమవారం విద్యానగర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కర్నాటక తరాహాలో ప్రైవేట్ విద్యాసంస్థల్లో 25శాతం సీట్లును పేదవిద్యార్థులకు కేటాయించాలన్నారు. అలాగే కోట్లలో పెండింగ్‌లో ఉన్న ఫీజుల రియంబర్స్‌మెంట్‌ను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలన్నారు. అలాగే ప్రభుత్వ స్కూళ్లలో పదోతరగతి విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లు అందజేసి డిజిటల్ క్లాసులు నిర్వహించాలన్నారు. ఐడెంటీకార్డు తోపాటు సూటుబూట్లను ప్రభ్వుమే అందించి కార్పొరేట్ బడులకు దీటుగా తీర్చిదిద్దాలన్నారు. అంతేకాకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యకు ప్రాధాన్యత కల్పించి అధిక బడ్జెట్ కేటాయించాలని రామకృష్ణ డిమాండ్ చేశారు. ఈసమావేశంలో విద్యార్థులు పల్లవి, అంకిత, ఉమా, రాణి, శిరీష, దివ్య, ప్రీతి, రమేష్, రఘు, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

### సెక్యూరిటీ గార్డ్ వద్ద గంజాయి పట్టివేత..

**దుండిగల్, జూలై 15, ప్రభాతవార్త**
ఆదివారం అర్థరాత్రి ఓస్‌ఓటి, పిఎస్ దుండిగల్ వారి సంయుక్త ఆపరేషన్‌లో గాగిలాపూర్‌లోని ఒక ఇంటిలో అద్దెకి ఉంటున్న ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకొని విచారించగా అతని వదనద నుండి 3.8కేజీల గంజాయిని స్వాధీన పరుచుకుని అతని మీద కేసు నమోదు చేసి సోమవారం కోర్టుకు పంపడం జరిగింది. శుభకంత జన వృత్తిరీత్యా సెక్యూరిటీ గార్డ్‌గా పనిచేస్తున్నాడు. శుభకంత జన రెండు సంత్సరాల క్రితం ఒరిస్సా నుంచి గాగిలాపూర్ వచ్చి రూమ్ అద్దెకి తీసుకొని నివసిస్తున్నాడు. ఈ మధ్యనే ఒరిస్సాలోని తన మిత్రుడు అయినా జిల్లు అనే వ్యక్తి ద్వారా దాదాపు నాలుగు కేజీల గంజాయిని రూ.15000కు తీసుకున్నాడు. దాన్ని శుభకంతకు తెలిసిన అమిత్‌కు అమ్మి సొమ్ము చేసుకోవాలని అనుకున్నాడు. సమాచారం అందుకున్న ఎస్‌ఓటీ, దుండిగల్ పోలీసులు అతన్ని అదుపులోకి తీసుకున్నారు. నిందితుడిపై ఇదివరకు ఎటువంటి గంజాయి కేసులు లేవు. కేవలం డబ్బు ఆశతో ఈ పని చేసినట్టుగా అంగీకరించాడు. పరారీలో ఉన్న జిల్లు, అమితుల కోసం ప్రత్యేక బృందాలు గాలిస్తున్నాయి.

### ట్రాన్స్‌జెండర్ హత్య కేసును ఛేదించిన పోలీసులు..




సమావేశంలో మాట్లాడుతున్న డీసీపీ సురేష్ కుమార్

**సంజీవ్‌రెడ్డి నగర్, జూలై 15, ప్రభాతవార్త**
సనత్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ నెల 12వ తారీకున మృతి చెందిన ట్రాన్స్‌జెండర్ హత్య కేసును సనత్‌నగర్ పోలీసులు ఛేదించారు. ఈ సందర్భంగా సోమవారం సనత్‌నగర్ డీసీపీ సురేష్ కుమార్ మీడియాకు వివరాలు వెల్లడించారు. ట్రాన్స్‌జెండర్ సుశీలను హత్య చేసింది సాగర్ సింగ్ తో పాటు ముగ్గురిని అరెస్టు చేసినట్లు తెలిపారు. డబ్బు కోసమే ట్రాన్స్‌జెండర్ సుశీల హత్య చేసినట్లు నిందితులు అంగీకరించినట్లు తెలిపారు. హత్య చేసిన వారిలో సాగర్ సింగ్, ప్రవీణ్, విశ్వజిత్ అభినవ్‌లను అరెస్టు చేసినట్లు తెలిపారు. సాగర్ సింగ్ 19 కేసుల్లో నిందితుడు దొంగతనాల కేసులు అతనిపై పిడి యాక్ట్ కూడా ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలానగర్ డీసీపీ సురేష్ కుమార్, ఏసీపీ ఎం.హనుమంతరావు, బాలానగర్ ఇన్స్‌పెక్టర్ నవీన్ కుమార్, సనత్‌నగర్ ఇన్స్‌పెక్టర్ ఏ.పురేందర్‌రెడ్డి, డిటెక్టివ్ ఇన్స్‌పెక్టర్ నాగిరెడ్డి, సనత్‌నగర్ సిబ్బంది పాల్గొన్నారు.

### హత్యలను పసిగట్టడంలో ఇంటిలిజెన్స్ విభాగం విఫలం

**సైఫాబాద్, జులై 15 ప్రభాతవార్త:**
పాత నగరంలో ఇటీవల జరిగిన హత్యలపై ఇంటలిజెన్స్ విభాగం ముందుగా గుర్తించడంలో విఫలం చెందిందని జమియ్ ఉలమా ఆంధ్ర-తెలంగాణ రాష్ట్రాల కార్యదర్శి ముక్తి మేరాజుద్దీన్ ఆరోపించారు. ఈ మేరకు సోమవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా ఉండేందుకు ముందు జాగ్రత్త చర్యగా ప్రభుత్వం ఇంటలీజెన్స్ విభాగాన్ని పటిష్టం చేయాలని డిమాండ్ చేశారు. శాంతి, సామరస్యాన్ని కాపాడటంలో హైదరాబాద్ నగరం చాలా కాలంగా కొనసాగుతున్నదని, హింసంకు దూరంగా ఉంటున్నదన్నారు. ఇది ప్రపంచ పెట్టుబడి దారులు, స్థానిక వ్యాపారుల మౌలిక సదుపాయాల నుంచి పెట్టుబడులను అకర్షిస్తున్నదని ఆయన తెలిపారు.హైదరాబాద్ నగరంలో ఇప్పటి వరకు పోలీసులు అత్యున్నతమైన సేవలు అందించారని, కాని పాత నగరంలో జరిగిన హత్యలను ముందుగా అంచనా వేయడంలో ఇంటలిజెన్స్ విభాగం విఫలం చెందిందన్నారు. మైనార్టి విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు చెల్లించాలని, విదేశాల్లో విద్యను అభ్యసించడానికి అవకాశం కల్పించాలని, మైనార్టి రెసిడెన్షియల్ పాఠశాలల్లో విద్యార్థులతో భర్తీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# అంగరంగ వైభవంగా పెద్దమ్మతల్లి శాకంబరి ఉత్సవాలు

-వేలాదిగా తరలివచ్చి మొక్కులు తీర్చుకున్న భక్తులు

-గత మూడు రోజుల నుండి నిత్య హారతులతో శోభాయమానంగా అమ్మవారు



ప్రత్యేక యాగం నిర్వహిస్తున్న ఆలయ ట్రస్టీ పి. విష్ణువర్ధన్‌రెడ్డి దంపతులు

**పంజగుట్ట, జూలై 15 (ప్రభాతవార్త):**
జూబ్లీహిల్స్ పెద్దమ్మ తల్లి దేవాలయంలోని అమ్మవారి శాకంబరి ఉత్సవాలు గత మూడు రోజుల నుండి అంగరంగ వైభవంగాజరిగాయి.ఈ మూడు రోజుల నుంచి అమ్మవారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. భక్తులందరూ ఈ మహత్తరమైన శాకంబరి ఉత్సవాలను కనులారా తిలకించి శ్రీ పెద్దమ్మ వారి తీర్ధ ప్రసాదములు స్వీకరించి ఆ లోకమాతఆదిపరాశక్తి,ఇచ్ఛాశక్తి, క్రియాశక్తి స్వరూపిణి, అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకి అయిన పెద్దమ్మ తల్లి కృపాకటాక్షములకు వేలాది మంది భక్తులు పాత్రులై తరించారని ఆలయ ఫౌండర్ ట్రస్టీలు పి. ఇందిరా జనార్ధన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పి.విష్ణువర్ధన్‌రెడ్డిలు వివరించారు.చివరి రోజైన శాకంబరి ఉత్సవాలలో భాగంగా ఉదయం 6 గంటలకు దర్శనము, హారతి, మంత్ర పుష్పము,తీర్ధ ప్రసాత వినియోగములు, మధ్యాహ్నం నుంచి పూర్ణాహుతి, మంత్రపుష్పం, చండీహోమం, బలిహోమం,కలశోద్వాసన, ప్రోక్షణ,ఆశీర్వచనములు, బుత్తిక సన్మానములు నిర్వహించారు. ఇక చివరిగా శ్రీ పెద్దమ్మవారి ఉత్సవ మూర్తి పల్లకిసేవ, విశేష బాణ, సంచా విన్యాసములు గావించారు.ఇప్పటి వరకు దేవస్థానంలో అలంకరణ గావించిన కూరగాయలను భక్తులనుయవితరణ చేసినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి జి.శ్రీనివాసరాజు పేర్కొన్నారు. శాకంబరి ఉత్సవాలలో భాగంగా ట్రస్టీ పి.విష్ణువర్ధన్‌రెడ్డి దంపతులు సోమవారం ప్రత్యేక యాగంలో పాల్గొని అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు.శాకంబరి ఉత్సవాలలో భాగంగా మూడురోజుల నుండి అమ్మవారికి ప్రతినిత్యము దేవాలయ ప్రాంగణమంతా వివిధ కూరగాయాలతో అలంకరించిన విధానం భక్తులను విశేషంగా అలరించింది.

## బోనాలు ఘనంగా నిర్వహించుకునేందుకు చర్యలు చేపట్టాలి : ఎమ్మెల్యే



బోనాల బ్రోచర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్ తదితరులు

**ముషీరాబాద్, జూలై 15, ప్రభాతవార్త:** ఎంతో ప్రసిద్ది చెందిన శ్రీకనకాల కట్టమైసమ్మ ఆలయంలో బోనాలు ఘనంగా నిర్వహించుకునేందుకు చర్యలు చేపట్టాలని వివిధ శాఖాధికారులను ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ ఆదేశించారు. సోమవారం కట్టమైసమ్మ ఆలయంలో బోనాల బ్రోచర్‌ను ఆయన స్థానిక కార్పోరేటర్ రచనశ్రీ, ఆలయ ఫౌండర్ ఛైర్మన్ గోల్కొండ గౌతంకుమార్ పటేల్, సర్కిల్ 15 డీఎంసీ మోయినుద్దీన్, చిక్కడపల్లి ట్రాఫిక్ సీఐ వీరేశం తదితరులతో కలసి ఆవిష్కరించారు. అనంతరం వివిధ శాఖల అధికారులతో ఏర్పాటుచేసిన సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ కట్టమైసమ్మ ఆలయంలో ఆషాడమాసంలో జరిగే బోనాల పండుగకు నగర నలుమూలల నుండి భక్తులు భారీగా పాల్గొంటారని గుర్తు చేశారు. బోనాల సందర్భంగా భక్తులకు, బోనాలు సమర్పించే మహిళలకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా అధికారులందరూ ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. ముఖ్యంగా ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ట్రాఫిక్‌పోలీసులు, శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా లా అండ్ ఆర్డర్ పోలీసులు ప్రత్యేక చొరవ చూపాలని సూచించారు. ఆలయ పరిసరాలలో ఎలాంటి పారిశుధ్య సమస్యలు తలెత్తకుండా జీహెచ్ఎంసీ అధికారులు, వాటర్‌వర్క్స్ అధికారులు చూడాలని, వీధిదీపాలు ముందుగా మరమ్మత్తులు చేయించి, ఎటువంటి విద్యుత్ సమస్యలు తలెత్తకుండా విద్యుత్ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్పొరేటర్ రచనశ్రీ మాట్లాడుతూ దేవాలయం వద్ద బోనాల సందర్భంగా వేసే తాత్కాలిక షెడ్లకు బదులు శాశ్వత షెడ్లు ఏర్పాటుచేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో హిమాయత్‌నగర్ తహసీల్దార్ సంధ్యారాణి, దేవాదాయశాఖ ఇన్స్‌పెక్టర్ సురేఖవాణి, దోమలగూడ ఎస్ఐ శ్రీనివాస్‌రెడ్డి, ఏఎంహెచ్ఓ మైత్రేయి, స్ట్రీట్‌లైట్ ఏఈ జ్యోతిర్మయి, వాటర్ వర్క్స్ మేనేజర్ శ్రీధర్, ఆలయ ఈవో సాంబశివరావు, బీఆర్ఎస్ యువనేత ముఠా జైసింహ, బీజేపీ రాష్ట్ర నాయకులు వెంకటేష్, ఆలయ అర్చకులు సాత్విక్‌శర్మ, సిబ్బంది సత్యనారాయణ, బీఆర్ఎస్ నాయకులు ముచ్చకుర్తి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## బండ్లగూడలో అంగన్వాడీల బలోపేతానికి కృషి : మేయర్ లతా ప్రేమ్‌గౌడ్



బండ్లగూడలో జరిగిన అమ్మమాట అంగన్వాడి బాట కార్యక్రమంలో పాల్గొన్న మేయర్ లతా ప్రేమ్‌గౌడ్

**నార్సింగి, జూలై 15 ప్రభాతవార్త :** బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ పరిధిలో అంగన్వాడీల బలోపేతానికి కృషి చేస్తున్నామని మేయర్ మద్దెల లతా ప్రేమ్‌గౌడ్ పేర్కొన్నారు. సోమవారం కార్పోరేషన్ పరిధిలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో "అమ్మ మాట అంగన్వాడీ బాట" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మేయర్ లతాగౌడ్ చిన్నారులతో కలిసి ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ అంగన్‌వాడీ సెంటర్లలో చిన్నారులను ఆడిస్తూ, పాడిస్తూ అక్షరాలు నేర్పిస్తున్న తీరు చాలా బాగుందన్నారు. అంగన్వాడీలను మరింత బలోపేతం చేసేందుకు సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారని తెలిపారు. అంగన్వాడీలకే సొంత భవనాలు నిర్మించి ఇవ్వడంతో పాటు బాలింతలు, గర్భిణీలు, చిన్నారులకు అవసరమైన పోషకాహారంను కూడా ఇక్కడే అందిస్తున్నారన్నారు. తల్లులు ఆకు కూరలు, చిరు ధాన్యాలు ఎక్కువగా తీసుకుంటే గర్భంలోని పిండమైనా, పాలు తాగే పిల్లలైనా ఆరోగ్యంగా ఉంటారన్నారు. ముఖ్యంగా సీజనల్ పళ్లను తీసుకున్న వారిలో రోగ నిరోధక శక్తి అధికంగా ఉంటుందని తెలిపారు. మరుగుదొడ్డి లేక పిల్లలు ఇబ్బందులు పడుతున్న విషయంను తెలుసుకున్న మేయర్ వెంటనే ఇక్కడ మరుగుదొడ్డిని నిర్మించి ఇస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు నాగలక్ష్మీ, సరస్వతీ, షాలిని, మెప్మా రీసోర్స్ పర్సన్ వనజ, ఆశా వర్కర్ విజయ తదితరులు పాల్గొన్నారు.

### డ్రగ్స్ రహిత తెలంగాణలో విద్యార్థులు భాగస్వామ్య కావాలి : ఎసిపి శ్రీనివాసరావు




డ్రగ్స్‌పై అవగాహన కల్పిస్తున్న ఎసిపి శ్రీనివాసరావు

**మూసాపేట్, జూలై 15, ప్రభాతవార్త :**
డ్రగ్స్ రహిత తెలంగాణలో విద్యార్థులు భాగస్వామ్య కావాలని విద్యార్థులకు ఏసీపీ శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. సోమవారం కూకట్‌పల్లిలోని స్థానిక అశోక గార్డెన్స్‌లో వివేకానంద డిగ్రీ కాలేజ్ అన్యువల్ డే సెలబ్రేషన్స్‌లో ఏసీపీ శ్రీనివాసరావు ముఖ్య అతిదిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులందరూ బాగా చదువుకొని ప్రభుత్వ ఇస్తున్న ఉద్యోగ నోటిఫికేషన్లను ఉపయోగించుకుని ప్రభుత్వ ఇస్తున్న ఉద్యోగ నోటిఫికేషన్లను ఉపయోగించుకుని ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి ప్రజలకు సేవ చేయాలన్నారు. అదేవిధంగా విద్యార్థులు ఎవరూ డ్రగ్స్‌కు బానిసలు కాకూడదని, ఎవరైనా డ్రగ్స్ సేవిస్తే వారిపట్ల పోలీస్ డిపార్ట్‌మెంట్‌కి ఇన్ఫర్మేషన్ ఇవ్వాలన్నారు. అనంతరం విద్యార్థుల అందరిచేత డ్రగ్స్ రహిత తెలంగాణలో భాగస్వాములు కావాలని ప్రమాణం చేయించారు. తదనంతరం కాలేజ్ చైర్మన్‌డా.కొరదాల నరేష్ మాట్లాడుతూ భారతదేశం ఆర్థికంగా అభివృద్ధి చెందుతుందని, దేశ అభివృద్ధిలో విద్యార్థులందరూ భాగస్వాములు కావాలని విద్యార్థులందరూ ప్రభుత్వ ఉద్యోగాలే కాకుండా సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ సాధించాలని భారతదేశ యొక్క ఖ్యాతి ప్రపంచ దేశాలకు తీసుకువెళ్ళడంలో విద్యార్థుల పాత్ర అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి ఇన్స్‌పెక్టర్ ముత్తు, కాలేజ్ డైరెక్టర్ కె.వి. లావణ్య, ఆర్గనైజ్ డీన్ మౌనిక, ప్రిన్సిపల్ బి.ఎన్.రాజేష్, వైస్ ప్రిన్సిపల్ భాగ్య, స్టూడెంట్స్ డీన్ రాజేశ్వరరావు పాల్గొన్నారు.

## శృతిమించుతున్న సైబర్ నేరాలు

**అల్వాల్, జూలై 15 ప్రభాతవార్త:**
సైబర్ నేరగాళ్ళ అగడాలు శృతిమించుతున్నాయి. మాయ మాటలుతో బురుడీ కొట్టిస్తున్న వీరు అందిన కాడికి దండుకుంటున్నారు. సోమవారం అల్వాల్‌లో ఇటువంటి సంఘటన జరిగింది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం ఆర్టీలో పని చేస్తున్న మదుసూధన్ మచ్చబొల్లారం నివాసం ఉంటున్నారు. ఈ నెల 15 సోమవారం గుర్తు తెలియన నెంబరు నుంచి ఫోన్ కాల్ అతనికి వచ్చింది. స్పెషల్ బ్రాంచి పోలీసులమని కొడుకు రాహుల్ డ్రగ్స్ కేసులో అదుపులోకి తీసుకున్నామని పోలీసు స్టేషన్‌కు రావాలని ఫోన్ కట్ చేయడం జరిగింది. విషయం తెలుసుకోవడానికి మదుసూధన్ కొడుకుకు ఫోన్ చేయగా స్విచ్చాప్ వచ్చింది. రాహుల్ ముందు రోజు స్నేహితులుతో కలిసి టూర్‌కు వెళ్ళాడు. కొద్ది సేపటికే మరలా ఫోన్ చేసి కేసు నుంచి రాహుల్‌ను పక్కకు జరపడానికి ముందుగా 50 వేలు రూపాయలు ఆన్‌లైన్ ద్వారా ట్రాన్స్‌ఫర్ చేయాలని సదరు వ్యక్తి కోరారు. కొడుకు ఫోన్ స్విచ్చాఫ్‌గా ఉండడంతో బాధితుడికి అనుమానం వచ్చింది. నిజంగానే రాహుల్ ఇబ్బందులో ఉన్నాడని నమ్మిన మదుసూధన్ ఫోన్ చేసిన వారు చెప్పిన అకౌంట్‌కు 50వేలు ట్రాన్స్‌ఫర్ చేశాడు. కొంత సేపటికి మరోసారి ఫోన్ చేసిన నేరగాడు డబ్బు సరిపోదు మరో లక్ష ట్రాన్స్‌ఫర్ చేయాలని చెప్పాడు. అంతా గందరగోళంగా ఉన్న సమయంలో కొడుకు రాహుల్ నుంచి ఫోన్ వచ్చింది. డ్రగ్స్ కేసు ఏమిటి స్పెషల్ బ్రాంచి పోలీసులు ఫోన్‌లు చేసు_న్నారని డబ్బులు ఇచ్చానని తెలిపాడు. కంగుతిన్న అతను తిరుమలలో స్వామి వారి దర్శనం కోసం వెళ్ళానని అందుకు ఫోన్ స్విచ్చాఅఫ్ చేసినట్లు తండ్రికి తెలిపాడు. మోసం జరిగిందని గుర్తించిన రాహుల్ అల్వాల్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని తండ్రికి తెలిపాడు. బాధితుడు పోలీసు లకు ఫి ర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## అక్రమ నిర్మాణాలు చేపడితే చర్యలు : ఏసిపి ఖాదర్





**అత్తాపూర్ జూలై15,ప్రభాతవార్త :**
అక్రమ నిర్మాణాలు చేపడితే చర్యలు తప్పవని ఏసిపి ఖాదర్ హెచ్చరించారు.సోమవారం రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని శ్రీదేవి కాలనీలో అక్రమంగా చేపట్టిన నిర్మాణాలను జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ రవి కుమార్ ఆదేశాల మేరకు టౌన్ ప్లానింగ్ ఏసిపి ఖాదర్ రంగంలోకి దిగి కూల్చివేయించారు.ఈ సందర్భంగా ఏసిపి మాట్లాడుతూ.....అనుమతుల విరుద్ధంగా అక్రమంగా నిర్మాణాలు చేపడితే నిర్మాణాలు కూల్చివేయడంతో పాటు చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటిస్తూ నిర్మాణాలు చేపట్టాలని లేకుంటే నిర్మాణదారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు.



## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

**తలకొండపల్లి, జూలై 15, ప్రభాతవార్త:** తలకొండపల్లి మండలంలోని జంగారెడ్డిపల్లి గ్రామానికి చెందిన కల్వకోలు జంగయ్య కుమారుడు కల్వకోలు మహేష్ మృతి చెందిన విషయాన్ని ఎంపిపి తిరుమని నిర్మల శ్రీశైలం గౌడ్ ద్వారా తెలుసుకున్న తలకొండపల్లి జెడ్పిటిసి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్‌చైర్మన్ ఉప్పల వెంకటేష్ తన ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా బాధిత కుటుంబానికి 3000 సహాయం అందజేశారు. మరియు తలకొండపల్లి ఎంపిపి నిర్మల శ్రీశైలం 2000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపిపి తిరుమణి నిర్మల శ్రీశైలంగౌడ్ మోహన్‌రెడ్డి మీసాల మధు పసుల మల్లేష్ పబ్బతి మల్లేష్ మీసాల మహేష్ లక్ష్మయ్య మల్లయ్య పెంటయ్య శ్రీను నరసింహా పాల్గొనడం జరిగింది.

## సిఐటియూ ఆధ్వర్యంలో కొనసాగుతున్న సమ్మె



**తలకొండపల్లి, జూలై 15, ప్రభాత వార్త:** తలకొండపల్లి మండల కేంద్రంలో సిఐటియూ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సమ్మె సోమవారం రెండో రోజుకు చేరుకుంది. మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్నం భోజనం వండే కార్మికులందరికీ తమ డిమాండ్ల సాధనకై సమ్మె కొనసాగిస్తున్నారు. ఈ సమ్మెకు సిఐటియూ బ్లాక్ కార్యదర్శి జలల పెంటయ్య ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. గత కొన్ని రోజులుగా చాలీచాలని వేతనాలతో విద్యార్థిని విద్యా ర్థులకు మధ్యాహ్న భోజనం వండి పెడుతున్నారని ప్రభుత్వం వారి సేవలను గుర్తించి వారి కనీస వేతనచట్టం అమలు చేసే విధంగా చర్యలు చేపట్టా లని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియూ మండల కార్యదర్శి రమాదేవి మండల అధ్యక్షుడు ప్రేమలత తోపాటు ఆయా గ్రామాల మధ్యాహ్న బోజన కార్మికులు పాల్గొన్నారు.

## నన్న బువ్వతినుండ్రి.. సక్కగా చదువుండి

### యువత సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలి
### ఉమ్మడి మండలాలల మాజీ ఎంపిపి శివశంకర్ గౌడ్



చేగూరు హైస్కూల్‌లో విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేస్తున్న మాజీ ఎంపిపి శివశంకర్‌గౌడ్

**నందిగామ, జూలై 15, ప్రభాతవార్త:** క్రమశిక్షణతో చదివి అందరూ ఉన్నతులుగా ఎదగాలని యువత సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలని ఉమ్మడి మండలాలల మాజీ ఎంపిపి శివశంకర్ గౌడ్ పిలుపు నిచ్చారు. సోమవారం నందిగామ మండలం చేగూరులో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చేగూరు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బంటారం మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో సొంత ఖర్చులతో విద్యార్థులకు ఉచితంగా బట్టలు ఐడికార్డులు టై బెల్టులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంచి సేవా దృక్పథం ఉన్న మల్లేష్ గౌడ్‌ను మాజీ ఎంపిపి అభినందించారు. ఈ కార్యక్రమంలో పబ్బే రవితేజ కావలి మధుయాదవ్ యాదగిరిగౌడ్ శ్రీనివాస్‌గౌడ్ పబ్బే నరేందర్ అన్నారం నరసింహ ఎల్లికట్ల రాజు మంగలి శ్రీనివాస్ లేకపోతుల నరసింహ ఎంపి కుమార్‌గౌడ్ బాలరాజు గౌడ్ మంగళగిరి రఘుగౌడ్ రాజు కృష్ణ నర్సింగ్‌రావు చంటి నరేందర్ పవన్ వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్‌రెడ్డికి మాజీ ఎంపిపి కృతజ్ఞతలు



నందిగామ మండల కేంద్రంలో మాట్లాడుతున్న మాజీ ఎంపిపి శివశంకర్‌గౌడ్ తదితరులు

**నందిగామ, జూలై 15, ప్రభాతవార్త:** సిఎం రేవంత్‌రెడ్డి సర్కార్ కుల వృత్తులకు పెద్దపీట వేసి వారి జీవితాల్లో వెలుగులు నింపడం అభినందనీయమని ఉమ్మడి మండలాల మాజీ ఎంపిపి శివశంకర్‌గౌడ్ అన్నారు. సోమవారం మండల కే ంద్రంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఈత చెట్లను నమ్ముకుని ఉపాధి పొందుతున్న గీత కార్మికుల జీవితాలకు భద్రత భరోసానిస్తూ కాటమయ్య రక్షణ కవచం పేరుతో వారికి పనిముట్ల కిట్లను అందజేయడం సువర్ణ ఘట్టమ న్నారు. కాటమయ్య సురక్షకిట్లలో రోప్‌లు క్లిప్‌లు హ్యాండిల్స్ స్లింగ్ బ్యాగ్ లెగ్‌లూప్స్ వంటి పరికరాలున్న కిట్లను అందజేయడం పట్ల ఆయన సిఎం రేవంత్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో తాజా మాజీ ఎంపిపిటి దేపల్లె కుమారస్వామి గౌడ్ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు జంగ నరిసింహులు నవపేట్ రవీందర్‌గౌడ్ జగ్గశేఖర్‌లు ఉన్నారు.

## ప్రజలు మొక్కలు నాటి సంరక్షించాలి: కమిషనర్



బ్రూక్‌బాండ్‌కాలనీలో మొక్కలు పంపిణీ చేస్తున్న కమీషనర్ సాబేర్‌అలీ

**ఘట్‌కేసర్, జూలై 15, ప్రభాతవార్త:** ప్రతి ఇంటి వద్ద మొక్కలు నాటి పెంచాలని మున్సిపల్ కమీషనర్ ఎండి.సాబేర్‌అలీ అన్నారు. వనమహోత్సం కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆయన 6వ వార్డులోని బ్రూక్‌బాండ్‌కాలనీ మైదానంలో ప్రజలకు పలు రకాల మొక్కలను పంపిణీ చేశారు. ఈసందర్భంగా కమీషనర్ సాబేర్‌అలీ మాట్లాడుతూ రోజురోజుకు పెరిగిపోతున్న వాతావరణ కాలుష్యాన్ని నివారించేందుకు ప్రతిఒక్కరూ మొక్కలు పెంచాలని సూచించారు. వనమహోత్సవంలో నాటిన మొక్కలను నీరు పోసి సంరక్షించి పెద్దగా చేయాలని తెలిపారు.



ఆలయాల అధ్యక్షులుగా ఎన్నికైన మల్లేష్‌ని సన్మానిస్తున్న గ్రామపెద్దలు

## ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తా

**కీసర, జూలై15, ప్రభాతవార్త:** ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తానని ఎల్లమ్మ, పోచమ్మ, మైసమ్మ ఆలయానికి నూతనంగా ఎన్నికైన ఆలయ కమిటీ అధ్యక్షులు మీసాల మల్లేష్ తెలిపారు. సోమవారం నాగారం మున్సిపాలిటీ పరిధి లోని రాంపల్లి గ్రామంలో ఆలయాల నూతన కమిటీని గ్రామ పెద్దల సమక్షంలో ఎన్నుకోవడం జరిగింది. ఉపాధ్యక్షులుగా పోడవల్లి శ్రీ హరి, ప్రధాన కార్యదర్శిగా మీసాల సురేష్, కోశాధికారిగా నల్లోల బాలక్రిష్ణ, కార్యవర్గ సభ్యులుగా మీసాల భాస్కర్, ఎంకిరాల స్వామి, పొడువల్ల ఈశ్వర్, మంచాల నర్సింగ్‌రావు, పొడవల్ల రవి, సీనియర్ సలహదారులుగా మంచాల క్రిష్ణ, మంచాల శ్రీనివాస్, బందెల వెంకటేష్, మంచాల మహేందర్‌లను ఎన్నుకున్నారు.

## తహసీల్దార్ సేవలు మరువలేనివి

### డిసిసి ఉపాధ్యక్షుడు బొలుసని భీంరెడ్డి, ఎంపిటిసి ఆనందం



కుర్చీలు బహూకరిస్తున్న సాల్వీడ్ దళిత సంఘం నాయకులు

**కుల్కచర్ల; జులై 15 ;ప్రభాతవార్త;** కుల్కచర్ల తహసీల్దార్ సేవలు మరువలేనివని డిసిసి ఉపాధ్యక్షుడు బొలుసని భీంరెడ్డి, ఎంపిటిసి ఆనందం అన్నారు. సోమవారం వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం తహసీల్దార్ కార్యాలయంలో గ్రామ పరిదిలోని సాల్వీడ్ దళిత యువజన సంఘం ఆద్వర్యంలో 16 కుర్చీలను బహూకరించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ సాల్వీడ్ గ్రామంలో గత 40 సంవత్సరాలుగా పరిష్కారం కాని పనులు తహసీల్దార్ సహకారంతో డిప్యూటి తహసీల్దార్ రమేష్, ఆర్ఐ చొరవతో రైతులకు న్యాయ పరిష్కారం లభించినందున వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. పేదలకు సహకారం అందించడం గొప్ప విషయమని కుల్కచర్ల తహసీల్దార్ కార్యాలయంలో చాలా సమస్యలు తీరుతున్నాయని వారు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజి ఎంపిపి అంజిలయ్య, ల్యాగల నర్సిములు, హన్మంతు, శ్రీను, అంజిలయ్య, ల్యాగల అంజిలయ్య, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి అండగా ఉంటాము

### జర్పుల రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్టు ఛైర్మన్



ఆర్థిక సహాయం అందజేస్తున్న ట్రస్టు ఛైర్మన్ జర్పుల దశరథ్‌నాయక్

**కడ్తాల్, జులై 15 ప్రభాతవార్త :** కడ్తాల్ మండలం సాలార్‌పూర్ గ్రామ పంచాయతీకి చెందిన కర్రె ఎల్లయ్య అనారోగ్యంతో మరణించడం జరిగింది. స్థానిక నాయకుల నుండి విషయం తెలుసుకున్న రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్టు ఛైర్మన్ జర్పుల దశరథ్‌నాయక్ కుటుంబాన్ని పరామర్శించారు. వారికి మనోధైర్యాన్ని కల్పించి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదేవిధంగా వారి కుటుంబానికి రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్టు నుండి రూ. 5 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఒక మనిషి జన్మించడం చనిపోవడం సృష్టి ధర్మములో భాగమని చనిపోయిన వారి లోటును ఎవ్వరూ తీర్చలేరని కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని మీకు ఏ ఆపద వచ్చిన మీ కుటుంబ సభ్యునిగా మీ కష్ట సుఖాలలో పాలు పంచుకోవడానికి నేనున్నానని తెలియజేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి సువాలి పంతు, మాజీ ఎంపిటిసి ప్రియా రమేష్, నాయకులు పాండు, బాబా దాస్యకుమార్, రాజగోపాల్, జైపాల్, శ్రీను, రమేష్ నాయకులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి 19 దరఖాస్తులు

### ప్రజాపాలన సేవకేంద్రంలో 120



ప్రజావాణిలో దరఖాస్తులు స్వీకరిస్తున్న మేనేజర్ మల్లారెడ్డి

**ఘట్‌కేసర్, జూలై 15, ప్రభాతవార్త:** ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి అందిన వినతులను పరిశీలించి పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమీషనర్ ఎండి.సాబేర్‌అలీ తెలిపారు. ఘట్‌కేసర్ పురపాలక సంఘంలో సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో 19 ధరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. ప్రజాపాలన సేవాకేంద్రంలో ప్రజలు వివిధ సమస్యలపై 120 ధరఖాస్తులు అందజేశారు. మున్సిపల్ కమీషనర్ ఎండి. సాబేర్‌అలీ సూచన మేరకు మేనేజర్ మల్లారెడ్డి ప్రజల నుంచి వినతిపత్రాలను స్వీకరించారు. ప్రజల నుంచి అందిన ధరఖాస్తులను ఆయా విభాగాలకు పంపించి సిబ్బందితో పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## హైద్రాబాద్ క్రికెట్ అసోసియేషన్ స్టేట్స్ లీగ్స్‌కి చైత్రారెడ్డి ఎంపిక

**పెద్దేముల్, జులై 15, ప్రభాతవార్త:** హైద్రాబాద్ క్రికెట్ అసోసియేషన్ స్టేట్స్ లీగ్స్‌కి చైత్రారెడ్డి ఎంపికయ్యారు. పెద్దేముల్ మండలం గిర్మాపూర్ గ్రామానికి చెందిన చైత్రారెడ్డి ప్రస్తుతం తాండూరులోని మల్‌రెడ్డిపల్లి ప్రభుత్వ పాఠ శాలలో చదువుకుంటు క్రికెట్‌పై ఇష్టంతో లెజెండ్స్ క్రికెట్ అకాడమిలోశిక్షణ పొందుతుంది. భవిషత్తులో భారత్ జట్టు తరపున ఆడాలి అనేదే తన లక్ష్యమని పేర్కొంది. హైద్రాబాద్ క్రికెట్ అసోసియేషన్ బాలిక విభాగం జట్టుకు ఎంపికైన చైత్రారెడ్డిని కోచ్‌లు సోహెల్ సాహిల్ సోదరులతో పాటు ప్రధానోపాధ్యాయులు అనురాధ, ఉపాద్యాయులు, ఏ బ్లాక్ అధ్యక్షుడు లొంక నర్సిములు తదితరులు అభినందించారు.



తోటి క్రీడాకారులతో చైత్రారెడ్డి

## పుల్లెల గోపీచంద్‌ను కలిసిన లక్ష్మీనివాస్



**తలకొండపల్లి జూలై 15, ప్రభాతవార్త:** భారతీయ మాజీ బ్యాడ్మింటన్ క్రీడాకారుడు భారత జాతీయ బ్యాడ్మింటన్ జట్టు చీఫ్ నేషనల్ కోచ్ పుల్లెల గోపీచంద్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన టిఎస్ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీ నివాస్.



తహశీల్దార్ ఆశాజ్యోతికి వినతిపత్రం అందిస్తున్న రాంపూర్ గ్రామస్థులు

## వేరే గ్రామానికి చెందిన ఓట్లను తొలగించండి

**కోట్‌పల్లి, జూలై 15, ప్రభాతవార్త;** కోట్‌పల్లి మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో వేరే గ్రామానికి చెందిన ఓట్లు, బుగ్గాపూరం, కోట్‌పల్లి, తాండూర్ నియోజక వర్గం చెందిన ఓట్లు ఈడ్గి రాములు, ఇంకా చాలా పేర్లు నమోదు కావడం జరిగిందని సోమవారం నాడు కోట్‌పల్లి తహశీల్దార్ కార్యాలయంలోతహశీల్దార్ ఆశాజ్యోతికి వినతి పత్రం సమర్పించారు. ఈసందర్భంగా డాకా మహేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ. ఇటీవల ఎంపీ ఎన్నికల్లో వేరే గ్రామాల ప్రజలు ఓట్లు రాంపూర్ గ్రామంలో నమోదు కావడం జరిగిందన్నారు. అలాంటి ఓట్లను వెంటనే రద్దు చేయాలన్నారు. బుగ్గపూరం గ్రామానికి చెందిన ఈడ్గి రాములు, ఓటు తప్పుగా రాంపూర్ గ్రామంలో నమోదు కావడం జరిగిందని నా సొంత గ్రామం అయిన బుగ్గపూరం గ్రామంలో నా ఓటు మార్చలని కోరాడం జరిగిందన్నారు. అందుకు తహశీల్దార్ ఓట్లు ఏవైతే ఉన్నాయో వాటిని గుర్తించి పరిష్కరించడం జరగుతుందని తెలుపడం జరిగిందని అయన పేర్కొన్నారు, ఈకార్యక్రమంలో రాంపూర్ గ్రామస్థులు పాల్గోన్నారా

## కాంగ్రెస్‌లో చేరిన కార్పోరేటర్లు



కాంగ్రెస్ పార్టీలో చేరిన పీర్జాదిగూడ కార్పోరేటర్ అలువాల సరిత దేవేందర్

**బోడుప్పల్, జులై 15 (ప్రభాతవార్త) :** పీర్జాదిగూడ నగరపాలక సంస్థ కార్పోరేటర్లు అలువాల సరిత దేవేందర్, బండి రమ్య సతీష్‌గౌడ్‌లు సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేశారు. మాజీ ఎమ్మెల్యేలు మైనంపల్లి హనుమంతరావు, మలిపెద్ది సుధీర్‌రెడ్డి, మేడ్చల్ కాంగ్రెస్ ఇంచార్జి తోటకూరి వజ్రేష్‌యాదవ్‌ల సమక్షంలో వారు కాంగ్రెస్ పార్టీలో చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులైన కాంగ్రెస్‌లో చేరుతున్నట్లు తెలిపారు. దీంతో పీర్జాదిగూడ నగర మేయర్ జక్క వెంకట్‌రెడ్డి పదవికి మెప్పు వచ్చే అవకాశం ఉంది.

## ఎంఐఎం పార్టీ ఆధ్వర్యంలో ధర్నా



కొడంగల్‌లో ధర్నాలో పాల్గొన్న ఎంఐఎం పార్టీ నాయకులు

**కొడంగల్, జూలై 15ప్రభాతవార్త** ముస్లీం సోదరుల శుభకార్యాలయాలకు అవసరపడే షాదీఖానాను నూతనంగా నిర్మించాలని డిమాండ్ చేస్తు ఎంఐఎం పార్టీ అద్వర్యంలో ధర్నా, రాస్తారోకో చేపట్టారు. సోమవారం కొడంగల్-తాండూర్ ప్రధాన రహదారిలో చేపట్టిన ధర్నాలో ఎంఐఎం పార్టీ తాలూకా అద్యక్షులు ఎస్బీ. గుల్షన్ మాట్లాడుతు కొడంగల్ పట్టణంలోని తాండూర్ రోడ్డులో గల (ఉర్దూఘర్) షాదీఖానా శిధిలావస్థకు చేరుకున్నా పట్టించుకునే నాధుడే లేడని వాపోయారు. పేద ముస్లీంల వివాహాది శుభకార్యాలయకు ఎంతో అవసరపడే షాదీఖానా శిధిలావస్థకు చేరుకోవడంతో ఎంతో ఇబ్బందిగా ఉందని అన్నారు. గతంలో పలుమార్లు అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకువెళ్ళినా ఎవ్వరూ పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు శిధిలావస్థకు చేరుకున్న షాదీఖానాను నూతనంగా నిర్మించేందుకుఎ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జాతీయ రహదారిపై ధర్నా చేయడంతో కొద్దిసేపు ట్రాఫిక్‌కు అంతరాయం కలుగడంతో పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని ఆందోళనకారులకు నచ్చజెప్పారు. అనంతరం ర్యాలీగా వెళ్ళి కడా ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డికి వినతి పత్రాన్ని అందించారు. కార్యక్రమంలో ఎంఐఎం పార్టీ నాయకులు ఎండీ. సర్తాజ్‌హుస్సేన్, షేక్ రోమాన్, ముర్తుజా, ముస్తఫా, అజర్, అబీద్, షేక్ అహ్మద్, షాన్వాజ్, అమీర్, ఏజాజ్, ముబీన్, రహీం తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయురాలికి ఘనంగా సన్మానం



బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయురాలిని సన్మానిస్తున్న గ్రామస్తులు

**కొడంగల్, జూలై 15ప్రభాతవార్త** విద్యాబుద్ధులతో విద్యార్థుల విద్యాభివృద్ధికి ఎంతో కృషి చేసి బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయురాలిని గ్రామస్థులు ఘనంగా సన్మానించారు. వివరాల్లోకి వెళితే.. కొడంగల్ మున్సిపాలిటీ పరిధిలోని కొండారెడ్డిపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో గతకొంత కాలంగా ఉపాధ్యాయురాలిగా విధులు నిర్వహి స్తున్న పూర్ణిమ ఇటీవలే బదిలీ అయ్యారు. ఈ క్రమంలో సోమవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు పూర్ణి మను గ్రామస్థులు శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానిం చారు. ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతు ఉపాధ్యాయురాలు పూర్ణిమ విద్యార్థులకు విద్యాబుద్ధులతో పాటు క్రమశిక్షణ నేర్పించారని కొనియాడారు. అంతేగాక గురుకుల ప్రవేశ పరీక్షలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని సుమారు పదుల సంఖ్యలో విద్యార్థులను గురుకుల పాఠశాల లకు పంపడంలో కీలకపాత్ర పోషించారని అమె సేవలను కొనియా డారు. కార్యక్రమంలో గ్రామస్థులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్‌కు వినతి

**మేడ్చల్, జూలై 15. ప్రభాతవార్త :** మేడ్చల్ జిల్లాలోని మల్కాజ్‌గిరి పోస్టాఫీ స్‌కు స్వంత భవణ నిర్మాణం కోసం ప్రభుత్వ స్థలం కేటాయించాలని మల్కా జ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్‌కు పోస్టల్ అధికారులు వినతి పత్రం అం దజేశారు. మల్కాజ్‌గిరిలోని ఫోస్టాఫీజ్‌కు స్వంత భవణం లేక అద్దె భవణా ల్లో కొనసాగిస్తున్నామని వినతిలో పేర్కొన్నారు. అద్దె కాల పరిమితి తీరపో యిన అనంతరం ఫోస్టాఫీస్‌ను మార్చ డంతో వినియోగదారులకు ఇబ్బందిగా మారుతున్నదని, దీంతో పోస్టాఫీస్ సేవలు వినియోగించుకోవ డంలో కష్టతరంగా మారిందని తెలిపారు. పోస్టాఫీస్‌కు శాశ్వత భవణ నిర్మాణం కొరకు అనువైన ప్రభుత్వ స్థలాన్ని ఇప్పించాలని ఈ సందర్భం గా వారు కోరారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ సెక్రెటరీ లక్ష్మీ నారాయణ, బిపిఎంలు రాజగోపాల్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



లక్ష్మీనర్సింహా కాలనీలో మురుగునీటి పారుదల కొరకు అవుట్‌లేట్ నిర్మించే స్థలాన్ని పరిశీలిస్తున్న రెడ్యానాయక్ తదితరులు

## మురుగునీటి పారుదల నిర్వహణకు ఏర్పాటు

**ఘట్‌కేసర్ రూరల్, జూలై 15, ప్రభాత వార్త:** పోచారం మున్సిపల్ అన్నోజిగూడ శ్రీ లక్ష్మీనర్సింహస్వామి కాలనీ మురుగునీటి పరిష్కరానికి డ్రైనేజీ నిర్మాణ పనులు చేపట్టనున్నట్లు సోమవారం తెలిపారు. గత కొన్ని సంవత్సరాలుగా కాలనీ డ్రైనేజీ నీరు రైతు పట్టాభూమిలో చేరి నీటికుంటగా మారుతుండటంతో మురుగునీటికి అవుట్‌లేట్ ఏర్పాటు చేయాలని భావిస్తున్నట్లు మున్సిపల్ వైస్ చైర్మన్ నానావత్ రెడ్యానాయక్ తెలిపారు. డ్రైనేజీ అవుట్‌లేట్ స్థలాన్ని వైస్ చైర్మన్ స్థానిక కౌన్సిలర్ చింతల రాజశేఖర్‌తో కలిసి సందర్శించి పరిశీలించారు. మురుగునీటి పారుదల స్థలాన్ని పరిశీలించిన వారిలో మున్సిపల్ ఏఈ మహిపాల్ యాదవ్, నల్లవెల్లి శేఖర్ ముదిరాజ్, రైతు సింగిరెడ్డి నర్సింహరెడ్డి, సంతోశ్‌నాయక్ తదితరులున్నారు.

## దేవాలయ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహాయం అందజేయాలి : జానకీరామ్



శివాలయ నిర్మాణానికి ఆర్థిక సహాయం అందజేస్తున్న మాజీ సర్పంచ్ జానకిరామ్

**కుల్కచర్ల; జులై 15 ; ప్రభాతవార్త;** కుల్కచర్లలో నూతనంగా నిర్మిస్తున్న శివాలయ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమ సహకారం అందజేయాలని మాజి సర్పంచ్ డా.జానకిరామ్ తెలిపారు. సోమవారం వికారాబాద్ జిల్లా కుల్కచర్ల కుల్కచర్ల మండల కేంద్రంలో వీరశైవ లింగాయత్ ఆద్వర్యంలో నిర్మిస్తున్న శివాలయ నిర్మాణానికి 11,000 రూపాయలు విరాళం అందజేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ దైవ కార్యంలో అందరూ పాలు పంచుకోవాలని తెలిపారు. కోరిన కోర్కెలు అందించే ఇష్ట దైవమైన శివుని ఆలయ నిర్మాణానికి పూనుకున్న వీరశైవ లింగాయత్ సభ్యులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. మిగతా వారు కూడా తమకు తోచిన విరాళాలు అందించి ఆలయ నిర్మాణంలో చేయూత అందించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వీరశైవ లింగాయత్ సభ్యులు పాల్గొన్నారు.

## మరికల్ గ్రామంలో మెడికల్ క్యాంప్



వైద్య శిబిరంలో పాల్గొన్న వైద్య అధికారులు ,ఆశాకార్యకర్తలు

**చౌడపూర్ జూలై15, ప్రభాతవార్త** చౌడపూర్ మండల పరిధిలోని మరికల్ గ్రామంలో పాలమూరు జిల్లా వైద్య ఆరోగ్య అధికారి కృష్ణ, టిబి నివారణ అధికారి డాక్టర్ ఎండి రఫీక్ ఆదేశాలతో ఎసిఎఫ్ మెడికల్ క్యాంపును నిర్వహించారు. మెడికల్ ఆఫీసర్ డాక్టర్ బివి నరేష్ చంద్ర ఆధ్వర్యంలో క్యాంపులు నిర్వహించి 169 మందికి ఎక్స్‌రే, 29 మందికి కళ్ల పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో డా. శ్రీజ, శ్రీనివాస్, పాండు, మాజీ సర్పంచ్, నర్సిరెడ్డి, రామ్మోహన్ శర్మ, శివ కుమార్, దామోదర్ రెడ్డి, నర్సింలు, వైద్య సిబ్బంది, యూసుఫ్ ,విజయ, శరభలిం గం, బాలరాజు, రాజు, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

## బ్లూ క్రాస్ ఆధ్వర్యంలో కుక్కల పట్టివేత




బ్లూ క్రాస్ ఆధ్వర్యంలో పట్టుకుంటున్న కుక్కలను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి

**కీసర, జులై15, ప్రభాతవార్త:** బ్లూ క్రాస్ అద్వర్యంలో కుక్కలను పట్టించడం జరుగుతుందని నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి తెలిపారు. సోమవారం మున్సిపల్ పరిధిలోని 17వ వార్డులో న్యూ హనుమాన్ నగర్ కాలనీలో బ్లూ క్రాస్ ఆద్వర్యంలో అనిమల్ బర్త్ కంట్రోల్‌లో భాగంగా పట్టుకుంటున్న కుక్కలను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్‌పెక్టర్ రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఫుట్‌పాత్‌ల ఆక్రమణల షెడ్లు తొలగింపు



ఫుట్‌పాత్‌ల ఆక్రమణలను తొలగింప జేయిస్తున్న కమీషనర్ సాబేర్‌అలీ

**ఘట్‌కేసర్, జూలై 15, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ పట్టణంలో సోమవారం ఫుట్‌పాత్‌లపై ఆక్రమణలను అధికారులు తొలగించారు. రైల్వేవంతెన నిర్మాణ పనులు జరుగుతున్న చోట దుకాణదారులు రోడ్ పక్కన ఆక్రమించుకొని సిమెంట్ అరుగులు నిర్మించి రేకుల షెడ్లు వేయడంతో రహదారి ఇరుకుగా మారింది. వంతెన పిల్లర్లు నిర్మించడంతో రెండు వైపులా వాహనాలు వెళ్లడానికి, పాదచారులకు ఇబ్బంది కరంగా మారింది. మున్సిపల్ చైర్‌పర్సన్, పోలీసులకు రవాణాశాఖ ఇచ్చిన లేఖను అనుసరించి మున్సిపల్ పాలకవర్గం ఆదేశాలు, ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులతో రోడ్ సైడ్ ఆక్రమణలు తొలగించారు. వారం రోజుల క్రితం మున్సిపల్ కార్యాలయం నుంచి రోడ్డు ఆక్రమణల షెడ్లు తొలగించాలని ప్రచారం చేశారు. వంతెన పనుల కారణంగా పాఠశాల, కళాశాల, కార్యాలయాలకు వెళ్లే వారికి పాదచారులకు అసౌకర్యం ఏర్పడుతుంది. ఈమేరకు సోమవారం మున్సిపల్ కమీషనర్ ఎండి.సాబేర్‌అలీ, వైస్‌చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, కౌన్సిలర్లు, సిబ్బంది జేసీబీలతో చేరుకొని రోడ్డు ఆక్రమణలను తొలగింప జేసి వాహనాలు వెళ్లే విధంగా వెడల్పు చేశారు. పట్టణంలో దుకాణదారులు రోడ్‌ను ఆక్రమించుకొని వేసిన ఇనుప షెడ్లను తొలగించుకొని తమకు సహకరించాలని ఆయన సూచించారు.

## జిల్లా అండర్ సెవన్ స్కేటింగ్ కాంపిటేషన్‌లో నవిష్ విజయం

**షాబాద్, జూలై 15, ప్రభాతవార్త :** జిల్లా అండర్ సెవన్ స్కేటింగ్ కాంపిటేషన్‌లో మొదటి స్థానంలో విజయం సాధించిన నవిష్‌ను శంషాబాద్‌కు చెందిన స్కేటింగ్ కోచ్ శంకర్ అభినందించారు. కూకట్‌పల్లిలోని బౌరంపేట్ స్కేటింగ్ అకాడమీ గ్రౌండ్‌లో జిల్లా స్థాయి అండర్ సెవన్ స్కేటింగ్ క్రీడ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలో రంగారెడ్డి, హైదరాబాద్‌కు చెందిన వివిధ స్కేటింగ్ క్రీడ సెంటర్‌ల నుండి పోటీలో పాల్గొన్నారు. రంగారెడ్డి జిల్లా షాబాద్‌కు చెందిన సీనియర్ జర్నలిస్ట్ మల్లేష్ కుమారుడు నవిష్‌కు జిల్లా అండర్ సెవన్ స్కేటింగ్‌లో ప్రథమ స్థానంలో విజయం సాధించాడని వివరించారు. విద్యార్థి దశ నుండి వివిధ రకాల క్రీడల్లో, నైపుణ్యం కలిగిన విద్యార్థులకు తప్పనిసరిగా తల్లిదండ్రులు వారిలోని ప్రతిభను గుర్తించి పిల్లలను ప్రోత్సహిస్తే అన్ని రంగాల్లో రాణిస్తారని తెలిపారు. సీనియర్ జర్నలిస్ట్ మల్లేష్ తన కుమారుని స్కేటింగ్‌లో రాణించేందుకు నిరంతరం కృషి చేయాలన్నారు.

### జాతీయ ఉపకార వేతనానికి అర్హత సాధించిన విద్యార్థులు



**షాబాద్, జూలై 15, ప్రభాతవార్త :** ఇంటర్మీడియట్‌లో మంచి మార్కులు సాధించి జాతీయ ఉపకార వేతనానికి షాబాద్ ఆదర్శ పాఠశాల (కళాశాల) నుండి నలుగురు విద్యార్థినీలు అర్హత సాధించినట్లు కళాశాల ప్రిన్సి పల్ శ్రీవాణ్య అన్నారు. సోమవవారం మీడియాతో మాట్లాడుతూ.... షాబాద్ ఆదర్శ పాఠశాల(కళాశాల)లో ఇంటర్మీడియట్ పూర్తి చేసుకున్న ఎస్.సృజన హన్సిక(962), ఎం.సంజన(944), పి. సిరి (933), కే.గీతాంజలి(924) మంచి మార్కులు సాధించి కేంద్ర విద్యా శాఖ నుండి ఉపకార వేతనానికి అర్హత సాధించినట్లు తెలిపారు. వీరికి ఒక్కొక్కరికి డిగ్రీలో సంవత్సరానికి రూ.10వేల చొప్పున, మూడు సంవత్సరాలకు రూ.30వేలు, పీజీలో సంవత్సరానికి రూ.10వేల చొప్పున రెండు సంవత్సరాలకు రూ.20వేలు మొత్తం ఒక్కొక్కరికి రూ.70వేలు కేంద్ర ప్రభుత్వం చదువు ఖర్చులకు గాను అందించనున్నట్లు తెలిపారు. కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించి, కేంద్ర ప్రభుత్వ ఉపకార వేతనానికి అర్హత సాధించిన విద్యార్థినీలను కళాశాల ప్రిన్సిపాల్ శ్రీవాణ్య, ఉపాధ్యాయులు అభినందించారు.

## ఘనంగా గోరింటాకు సంబురాలు



పొదుపు సంఘం ఆధ్వర్యంలో గోరింటాకు సంబురాలు చేసుకుంటున్న మహిళలు

**షాబాద్, జూలై 15, ప్రభాతవార్త :** భారతీయ సంస్కృతి సాంప్రదాయాలకు అద్దం పట్టే విధంగా ఆరోగ్యంతో పాటు అందంగా ఉండేవిధంగా ఎంతో గొప్ప ఔషదకారిణిగా ఉపయోగపడే గోరింటాకు ఆషాడ మాసంలో అనుకూల మాసం, ఆషాడమాసాన్ని పురస్కరించుకుని సోమవారం షాబాద్ మండల పరిధిలోని తాళ్లపల్లిలో సంధ్యా పొదుపు సంఘం ఆధ్వర్యంలో మహిళలు సంబురాలు జరుపుకున్నారు. ప్రత్యేక రంగవల్లులతో ఆటపాటలతో ఉల్లాసంగా, ఉత్సాహంగా, గోరింటాకు పండుగను అంగరంగ వైభవంగా జరుపుకున్నారు.

## కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య

**షాబాద్, జూలై 15, ప్రభాతవార్త :** కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన షాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని సోమవారం చోటుచేసుకుంది. ఇన్స్పెక్టర్ కాంతారెడ్డి తెలిపిన వివరాల మేరకు.... మండల పరిధిలోని మక్తగూడ గ్రామానికి చెందిన పిరంగి శ్రీశైలం(35) తరచు మద్యం తాగి తల్లిదండ్రులతో గొడవపడేవాడు. ఈనెల 13న మద్యం తాగి వచ్చి తల్లిదండ్రులతో గొడవపడ్డాడు. సోమవారం ఉదయం పొలానికి ఎరువుల బస్తా తీసుకుపోతానని భార్య సువర్ణకు చెప్పి వెళ్లాడు. ఉదయం 11గంటలకు శ్రీశైలం సోదరుడు వెంకటేష్ వచ్చి అన్న చెట్టుకు ఉరివేసుకున్నాడని చెప్పాడు. దీంతో గ్రామస్తులతో పొలం వద్దకు చేరుకుని శ్రీశైలంను రక్షించేందుకు ప్రయత్నించగా అప్పటికే మృతి చెందాడు. మృతునికి ఇద్దరు కూతుర్లు ఉన్నారు. మృతుని భార్య సువర్ణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## కమ్యూనికేషన్ స్కిల్స్‌తో ఉపాధికి దోహదం

**ఘట్‌కేసర్, జూలై 15, ప్రభాతవార్త:** మేనేజ్‌మెంట్‌లో బాషానైపుణ్యత ప్రాముఖ్యకు ఉంటుందని ఏయూ రిజిస్ట్రార్ డాక్టర్ బాలాజీ ఉట్ల అన్నారు. ఘట్‌కేసర్ మండలం వెంకటాపూర్‌లోని అనురాగ్ విశ్వవిద్యాలయంలో మేనేజ్‌మెంట్ విభాగం విద్యార్థుల కోసం మూడురోజుల పాటు రెసిడెన్షియల్ కమ్యూనికేషన్ వర్క్‌షాప్-కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్నారు. ఈవర్క్‌షాప్‌లో ఎంబిఏ మొదటి సంవత్సరం నుంచి 140 మంది విద్యార్థులు, 12 మంది ప్రొఫెసర్లు పాల్గొంటున్నారు. విద్యార్థులకు కమ్యూనికేషన్ స్కిల్స్ వారి ఉపాధికి ఎంతగానో ఉపయోగపడుతుందని, వేదికలపై మాట్లాడటానికి వెనుకంజ వేస్తారని భయం ఉండకుండా ప్రసంగించాలని సూచించారు. విద్యార్థులను 30 మంది బ్యాచ్‌గా చేసి 5 బ్యాచ్‌లుగా ప్రతివిద్యార్థి కనీసం 30 సార్లు నిలబడి మాట్లాడే విధంగా అవకాశం పొందేటట్లు చేయడమే కార్యక్రమ ఉద్దేశమని తెలిపారు. రకరకాలుగా ప్రిపేర్డ్ స్పీచ్, అన్ ప్రిపేర్డ్ స్పీచ్, వివిధ ఆడియన్స్‌ను ఉద్దేశించి మాట్లాడేటట్లుగా పలు కార్యక్రమాలు వివిధ అంశాలపై ఏర్పాటు చేసి విద్యార్థులు ఆత్మ విశ్వాసంతో మాట్లాడే విధంగా వర్క్‌షాపు నిర్వహించారు. ఈకార్యక్రమంలో విభాగాధిపతి విష్ణువందన, ప్రొఫెసర్లు పిఎస్ఎస్ మూర్తి, ఏ.ఎం.రావు, శాస్త్రి, మన్సూర్, సంపత్, వేణుగోపాల్, సుప్రియ, శివప్రియ, మాధవ, నరేందర్, కృష్ణతేజ, భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

## గ్రామంలో మద్యం అమ్మకాలు జరపవద్దు..
## బెల్టుషాపులను అరికట్టాలి

**శామీర్‌పేట, జూలై 15, ప్రభాతవార్త** పొన్నాల్ గ్రామంలో విచ్చలవిడిగా బెల్టుషాపులు ఉండటం వల్ల మద్యంకు బానిసలు అవతున్నారని వెంటనే ప్రభుత్వం బెల్టుషాపులను అరికట్టాలని ఆ గ్రామానికి చెందిన మహిళలు ఆందోళన వ్యక్తం చేశారు. సోమవారం శామీర్‌పేట మండలంలోని పొన్నాల్ గ్రామానికి చెందిన మహిళలు పలువురు గ్రామంలో బెల్టుషాపులు నిర్వహించకుండ సంబంధితులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని గ్రామంలో సుమారు 11మంది వరకు బెల్లుషాపులు నిర్వహిస్తున్నట్లు మహిళలు పేర్కొన్నారు. వయస్సు తేడా లేకుండ పలువురిని మద్యంకు బానిసలను చేస్తున్నారని అన్నారు. మధ్యం సేవించి వారు ఇళ్లల్లో మహిళలతో గొడవలు చేయటంతో పాటు మహిళలను కొట్టటం ఇబ్బందులకు గురిచేస్తున్నారని, బెల్టుషాపుల వల్ల మద్యం అమ్మకాలు చదువుకునే పిల్లలు కూడ మద్యం బారిన పడుతున్నారని, కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులకు గురువుతున్నట్లు మహిళలు ఆందోళన వ్యక్తం చేశారు. మద్యం సేవించి ఖాళీ బాటిల్స్‌ను వాకిళ్లలో పడేస్తున్నారని, దారిల్లోనే ఇళ్ల పరిసరాల్లోనే మూత్రం చేస్తున్నారని మహిళలకు, ప్రజలకు కూడ ఇబ్బందికరంగ మారిందన్నారు. వెంటనే పొన్నాల్ గ్రామంలో మద్యం అమ్మకాలు బెల్టుషాపులను అరికట్టాలని మహిళలు డిమాండ్ చేశారు.



ద్విచక్రవాహనాలను తనిఖీ చేసిన శామీర్‌పేట ఎస్‌ఐ మునీందర్,ఎఎస్‌ఐ,సిబ్బంది,తదితరులు

## ఉద్దెమర్రిలో వాహనాల తనిఖీ

**శామీర్‌పేట, జూలై 15, ప్రభాతవార్త** ఉద్దెమర్రిలో ద్విచక్రవాహనాలను శామీర్‌పేట పోలీసులు తనిఖీలు చేశారు. డ్రైవింగ్ లైసన్సు, హెల్మెట్స్‌పై వాహనదారులకు అవగాహన కల్పించారు. సోమవారం శామీర్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని మూడుచింతలపల్లి మండలం ఉద్దెమర్రి గ్రామంలో ద్విచక్ర వాహనాలను శామీర్‌పేట ఎస్ఐ మునీందర్, ఎఎస్ఐ అమృత, సిబ్బంది లావణ్య, రాజులు పాల్గొని ద్విచక్రవాహనదారులకు హెల్మెట్ వాడ కంపై, లైసన్స్ ఉన్న వారే వాహనాలను నడపాలని పలు అంశాలపై వాహన దారులకు అవగాహన కల్పించారు. హెల్మెంట్ వాడటం వల్ల ప్రమాదాలలో ప్రాణాలను కాపాడుకోవచ్చున్నారు. డ్రైవింగ్ లైసన్స్ ఉంటే రోడ్డు భధ్రలపై అవగాహన ఉంటుందని తప్పనిసరిగా డ్రైవింగ్ లైసన్స్ తీసుకున్న వారే వాహనాలను నడపాలని ఎస్ఐ. మునీందర్ వారికి సూచించారు. దీనిలో శామీర్‌పేట పోలీసు సిబ్బంది, వాహనదారులు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన చట్టాలపై ప్రజలకు అవగాహన అవసరం

**పేట్‌బషీరాబాద్ ఎసిపి రాములు**



నూతన చట్టాలపై పలు అంశాలపై అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న పేట్‌బషీరాబాద్ ఎసిపి రాములు,పాల్గొన్న సిఐ శ్రీనాథ్,

**శామీర్‌పేట, జూలై 15, ప్రభాతవార్త** నూతన చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించటం అవసరమని పేట్‌బషీరాబాద్ ఎసిపి రాములు పేర్కొన్నారు. సోమవారం శామీర్‌పేట పోలీస్‌స్టేషన్‌లో వివిధ గ్రామాల ప్రజలకు, పలువురు నాయకులకు నూతన చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. నూతన చట్టాలు, నేరాలకు సంబంధించిన చట్టాలపై, సైబర్ నేరాలకు సంబంధించిన వచ్చిన నూతన చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. నూతన చట్టాలపై అందరు కూడ అవగాహన పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎసిపితో పాటు శామీర్‌పేట సిఐ శ్రీనాథ్, ఎస్‌ఐలు హారిక, అనిత, పర్శురామ్, మునీందర్, ఎఎస్‌ఐలు, హెచ్‌సిలు, పిసి సిబ్బంది, పలువురు నాయకులు, గ్రామాల ప్రజలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## 15నుంచి అమ్మమాట-అంగన్‌వాడి బాట



అమ్మమాట-అంగన్‌వాడి బాట కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎంపిడిఓ మమతబాయి,పాల్గొన్న పంచాయతీ కార్యదర్శి మౌనిఖ, అంగన్‌వాడి టీచర్లు

**శామీర్‌పేట, జూలై 15, ప్రభాతవార్త** ఈ నెల 15నుంచి 20వ తేదీ వరకు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు అమ్మమాట-అంగన్‌వాడి బాట కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు శామీర్‌పేట మండల ఎంపిడిఓ మమతబాయి పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రమైన శామీర్‌పేట గ్రామంలో అంగన్‌వాడి టీచర్ల ఆధ్వర్యంలో గ్రామంలో అమ్మ మాట-అంగన్‌వాడి బాట కార్యక్రమాన్ని ఎంపిడిఓ ప్రారంభించారు. దీనిలో 3సంవత్సరాల పైబడిన పిల్లలను అంగన్‌వాడి కేంద్రంలో చేర్పించాలని కోరారు. అదే విధంగ 5సంవత్సరాల పిల్లలు బడిబయట కనిపించకుండ బడిలో చేర్పించాలన్నారు. పిల్లలను చదివించాలని, అంగన్‌వాడి కేంద్రాల్లో, ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని ఎంపిడిఓ మమతబాయి సూచించారు. ఇంటింటా పర్యటించి పిల్లలను అంగన్‌వాడిలో, పాఠశాలల్లో చేర్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓతో పాటు శామీర్‌పేట పంచాయతీ కార్యదర్శి మౌనిఖ, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ పద్మ, ప్రాథమిక పాఠశాల టీచర్లు, అంగన్‌వాడి టీచర్లు నిర్మల, రమాదేవి, శకుంతల, పప్పి, భవాని, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## వనమహోత్సవం, పరిశుభ్రతపై సమీక్ష



మున్సిపల్ కార్యాలయంలో వార్డు ఆఫీసర్లు,బిల్‌కలెక్టర్లు,శానిటరి, సిబ్బందితో సమీక్షించిన కమిషనర్ వెంకట గోపాల్, మేనేజర్ శ్రవణ్, తదితరులు

**శామీర్‌పేట, జూలై 15, ప్రభాతవార్త** తూంకుంట మున్సిపల్ కార్యాలయంలో వార్డు ఆఫీసర్లు, బిల్‌కలెక్టర్లు, శానిటరి సిబ్బందితో వనమహోత్సవంపై, పరిశుభ్రత, సీజనల్ వ్యాధులు పలు అంశాలపై కమిషనర్ వెంకట గోపాల్ సమీక్షించారు. సోమవారం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపల్ కార్యాలయంలో వనమహోత్సవం మొక్కలు నాటే కార్యక్రమంపై, ఇంటింటికి 6మొక్కల చొప్పున పంపిణీ చేయాలని, అదే విధంగ పరిసరాల పరిశుభ్రత, సీజనల్ వ్యాధులు ప్రబలకుండ తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని కమిషనర్ వెంకటగోపాల్ అన్నారు. అదే విధంగ వార్డులలో స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహించి పరిశుభ్రతకు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలు రోగాల బారిన పడకుండ ముందస్తు చర్యలు తీసుకోవాలని, మురికి నీరు, వర్షం నీరు గుంతల్లో నిల్వకుండ చూడాలని, దోమల నివారణకు తగు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ సమీక్షా సమావేశంలో మేనేజర్ శ్రవణ్‌కుమార్, ఆర్ఐ పి.భాస్కర్, వర్డు ఆఫీసర్లు, బిల్‌కలెక్టర్లు పాల్గొన్నారు.

## రూ.2.95 కోట్ల అభివృద్ధి పనులకు ఆమోదం

**జోగిపేట, జూలై 15, ప్రభాతవార్త:** అందోలు-జోగిపేట మున్సిపాలిటీ పరిధిలో రూ.2.95కోట్ల అభివృద్ధి పనులకు ఆమోదం తెలిపినట్లు మున్సి పల్ కమిషనర్ తిరుపతి తెలిపారు. సోమవారం జోగిపేటలోని మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ గూడెం మల్లయ్య అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఇందులో డివైడర్ సెంట్రల్ లైటింగ్ మరమ్మతులు, వర్షా కాలం నేపథ్యంలో అన్ని వార్డులలో శానిటేషన్ నిర్వహణ, సిసి రోడ్లు, మురికి కాలువలు తదితర చేపట్టాలని నిర్ణయించినట్లు ఆయన పేర్కొ న్నారు. ఈ సమావేశంలో వైస్‌ఛైర్మెన్ ప్రవీన్‌కుమార్, కౌన్సిలర్లు సురెందర్ గౌడ్, చిట్టిబాబు, డాకూరి శంకర్, కొరబోయిన నాగరాజు(నాని), హరిక్రిష్ణగౌడ్, దుర్గేష్, చందర్, పట్లోల్ల రేఖాప్రవీన్, రాచకొండ భవాని, గాజుల ధనలక్ష్మి పాల్గొన్నారు.

### ఆశాడి ఉత్సవాలకు ఆహ్వానం

**మర్కుక్, జూలై 15 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని పాండురంగా శ్రమం 93వ ఆశాడి ఉత్సవాలకు హాజరుకావాలని ఆశ్రమం నిర్వాహకులు మాజీ ఎమ్మెల్యే, డిసిసి అధ్యక్షుడు నర్సారెడ్డికి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా తూంకుంట నర్సారెడ్డి ఆశాడి ఉత్సవాలలో తప్పకుండా పాల్గొని శ్రీ రుక్మిణి పాండురంగస్వామిని దర్శించుకుంటానని తెలిపినట్లు ఆశ్రమ నిర్వాహకులు పేర్కొన్నారు.

## అమ్మ మాట అంగన్‌వాడి బాట కార్యక్రమం

**మేడ్చల్, జూలై 15. ప్రభాతవార్త :** అమ్మ మాట అంగన్‌వాడి బాట కార్యక్రమాన్ని మేడ్చల్ మండలంలోని గ్రామాలు, మేడ్చల్, గుండ్లపో చంపల్లి మున్సిపాలిటీలల్లో సోమవారం ఘనంగా నిర్వహించారు. పిల్లలను అంగన్‌వాడి కేంద్రాలకు పంపించాలని కోరుతూ గ్రామాల్లో అంగన్‌వాడి కేంద్రాల ఆధ్వర్యంలో స్వయం సహాయక సభ్యులు, కౌమార పిల్లలతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిడిపిఓ, సూపర్‌వైజర్లు, అంగన్‌వాడి టీచరులు పాల్గొన్నారు.

## బీఆర్‌ఎస్ ప్రభుత్వం విద్యుత్ గూర్చి చెప్పినవన్ని అబద్దాలే..

**- షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**కొందుర్గు, జూలై 15, (ప్రభాతవార్త) :** విద్యుత్ సరఫరా గూర్చి గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం చెప్పినవన్ని అబద్దాలేనని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. సోమవారం నాడు మండల పరిధిలోని ఆగిర్యాల సబ్ స్టేషన్‌లో లో వోల్టేజీ విద్యుత్‌ను నివారించేందుకు కోటి రూపాయల వ్యయంతో అదనంగా ఏర్పాటు చేసిన నూతన విద్యుత్ 5 ఎంవీఏ పవర్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఆయన ప్రత్యేక పూజలు చేసి ప్రారంభించారు. అక్కడే ఆయన మాట్లాడుతూ... గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం వ్యవసాయ రంగానికి 24 గంటలు విద్యుత్ సరఫరా చేస్తున్నామని అబద్దాలు చెప్పారని ఎక్కడ కూడా 12 గంటలకు మించి ఇవ్వలేదని అన్నారు. తాను ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రికార్డుల ప్రకారం నిరూపించానని అన్నారు. తమ ప్రభుత్వం వ్యవసాయరంగానికి నాణ్యమైన విద్యుత్ సరఫరా ఇస్తామని అన్నారు. ఆ తర్వాతా ఆగిర్యాల గ్రామంలో 5 లక్షల వ్యయంతో నిర్మించే పనులకు భూమి పూజా చేశారు. అలాగే మొక్కలను నాటారు. ఆ తర్వాతా నూతనంగా ఏర్పాడిన పాత ఆగిర్యాల గ్రామానికి వెళ్లి 25 లక్షల వ్యయంతో నిర్మించతలపెట్టిన నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణపు పనులకు భూమి పూజ చేశారు. గ్రామ పంచాయతీ భవనాని నాణ్యతతో పాటిస్తూ, సకాలములో నిర్మించాలని ఆయన కాంట్రాక్టర్‌కు సూచించారు. ప్రభుత్వ, ప్రైవేటు స్థలాలో విరివిగా మొక్కలు నాటాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డి, తహసీల్దార్ రమేష్‌కుమార్, ట్రాన్స్‌కో చీఫ్ జనరల్ మేనేజర్ ఆనంద్, ఆపరేషన్ డీఈ యాదయ్య, ఏడీఏ షాద్‌నగర్ మాదవ్ రావు ప్రోజక్షన్ డీసీ భాస్కర్‌రావు, ఏడీ మధన్‌మోహాన్, టీఆర్‌ఏ ఏడీ సరిత, కొందుర్గు ఆపరేషన్ ఏఈ రవికుమార్, సింగిల్ విండో ఛైర్మన్ దామోదర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, వివిధ పార్టీల నాయకులు బుద్దోల్ మల్లేష్‌గౌడ్, ఎన్.చంద్రశేఖర్, నర్సిరెడ్డి, బడికెల కృష్ణ, పురుషోత్తంరెడ్డి, మంగులాల్, షాద్‌నగర్ మాజీ మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ సయ్యద్ సాధిక్, మాజీ ఎంపీటీసీలు మంజులగౌడ్,రాజు, సత్యనారాయణరెడ్డి, మండల మాజీ కాంగ్రెస్ అధ్యక్షుడు వజ్రమ్మ పాల్గొన్నారు.

## కాస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించిన ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి

**షాద్‌నగర్, జూలై 15, (ప్రభాతవార్త) :** ఫరూఖ్‌నగర్ మండలం మొగిలిగిద్ద గ్రామంలో నిర్వహిస్తున్న కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని మహాబూబ్‌నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి సోమవారం సందర్శించి విద్యాలయంలోని సదుపాయల గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పాఠశాలలో విద్యార్థులు కూర్చొని తినడానికి డైనింగ్ హాల్ సౌకర్యవంతంగా లేదని, అదేవిధంగా విద్యుత్ సమస్యలతో ఇబ్బందులు పడుతున్నట్లు విద్యార్థులు తన దృష్టికి తీసుకువచ్చారని ఆయా సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. దాదాపు 500 మంది విద్యార్థులు చదువుకుంటున్న ఈ పాఠశాలలో సరియైన డైనింగ్ హాల్ లేకపోవడం వల్ల విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. విద్యార్థులకు ఎప్పుడు ఏ అవసరం ఉన్న తనను సంప్రదించవచ్చు అని ఆయన విద్యార్థులకు తెలిపారు. అనంతరం విద్యాయలంలో ఉన్న సమస్యలపై ప్రిన్సిపాల్ లికితపూర్వక వినతి పత్రం అందజేసింది. ఈ కార్యక్రమంలో ఫరూఖ్‌నగర్ ఎంఈఓ శంకర్‌రాథోడ్, స్థానిక టీఆర్‌ఎస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

## సమాజ సేవే నా లక్ష్యం : రొంపల్లి సంతోష్

**తాండూరు, జూలై 15, ప్రభాతవార్త :** సమాజ సేవే నా లక్ష్యమని.. సేవ చేయడంలోనే సంతృప్తి లభిస్తుందని తాండూరు లయన్స్ క్లబ్ అధ్యక్షులు రొంపల్లి సంతోష్‌కుమార్ అన్నారు. తన తండ్రి కీ.శే. రొంపల్లి కిష్టయ్య జ్ఞాపకార్థం లయన్స్ క్లబ్ తాండూరు శాఖ ఆధ్వర్యంలో క్లబ్ అధ్యక్షులు సంతోష్‌కుమార్ లయన్స్ క్లబ్ జోన్ ఛైర్మన్ బసనప్ప, కార్యదర్శి గాజుల వీర ప్రసాద్, సభ్యులు బోజిరెడ్డి, మల్లారెడ్డి, శరణుబసప్ప తదితరులతో కలిసి సోమవారం యాలాల మండలం నాగసముందర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల కోసం ఫ్యాన్‌లను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సమాజ సేవ చేయడమే తన లక్ష్యమని తెలిపారు. నిరుపేదలకు సేవ చేయడంలోనే సత్రృప్తి లభిస్తుందని అన్నారు. లయన్స్ క్లబ్ ప్రతినిధుల సూచనల మేరకు సేవా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పుట్టిన కాసేపటికే పసికందు మృతి

**వైద్యుల నిర్లక్ష్యంమే కారణమంటున్న బాధితులు**

**తాండూరు, జూలై 15, ప్రభాతవార్త :** ప్రసవం కోసం ఆసుపత్రికి వచ్చిన ఓ గర్భిణీ పరిస్థితి అయ్యో పాపం అనిపించింది. పుట్టిన కాసేపటికే పసికందు మృతి చెందడంతో ఆ తల్లి పేగుబంధం తల్లడిల్లి పోయింది. అయితే, పసికందు మృతికి ఆసుపత్రి వైద్యులు, సిబ్బందే కారణమంటూ బాధిత కుటుంబసభ్యులు ఆరోపించారు. ఈ సంఘటన వికారాబాద్ జిల్లా తాండూరులోని మాతా శిశు ఆసుపత్రిలో చోటు చేసుకుంది. ఇందుకు సంబందించి .. వికారాబాద్ జిల్లా బంటారం మండలం రేగడి మైలారంకు చెందిన శివకుమార్, కవిత దంపతులు. శివకుమార్ వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నారు. కవిత గర్భం దాల్చడంతో ఆమె తల్లిగారి ఊరు అయిన యాలాల మండలం దేవనూర్ గ్రామానికి వచ్చింది. ఆదివారం కవితకు పురుటి నొప్పులు రావడంతో కుటుంబీకులు ప్రసవం కోసం తాండూరు పట్టణంలోని మాతా శిశు ఆసుపత్రికి తీసుకువచ్చారు. ఉదయం ఆసుపత్రిలో చేరితే.. రాత్రి ప్రసవం జరిగింది. మగబిడ్డకు జన్మనిచ్చినట్లు వైద్యులు తెలి పారు. అయితే, కొద్ది సేపటికే శిశువు చనిపోయినట్లు వైద్యులు తెలిపారని కవిత భర్త శివకుమార్ అన్నారు. తన భార్య ప్రసవం విషయంలో వైద్య సిబ్బంది నిర్లక్ష్యం చేశారని ఆరోపించారు. వారి నిర్లక్ష్యం కారణంగానే శిశువు మృతి చెందినట్లు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయంపై ఆసుపత్రి ఆర్ఎంఓ డాక్టర్ అనిల్ మాట్లాడుతూ.. ప్రసవం తరువాత శిశువు ఆరోగ్యంగా ఉన్నట్లు గుర్తించామని, అయితే, శిశువు శ్వాసకోస సమస్య తలెత్తడంతో ఊపిరి ఆడకపోవడంతో శిశువు మృతి చెంది ఉంటుందని అన్నారు. శిశువు మృతికి వైద్యులు, సిబ్బంది నిర్లక్ష్యం ఏమి లేదని తెలిపారు.

## ఆర్‌ఓబీ పూర్తయ్యేలా సమిష్టిగా కృషిచేయాలని తీర్మాణం

**ఘట్‌కేసర్, జూలై 15, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్‌లో నిర్మిస్తున్న రైల్వేవంతెన పనులు త్వరగా పూర్తి చేసేందుకు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని ప్రజలు నిర్ణయించారు. ఘట్‌కేసర్ మున్సిపల్ శివారెడ్డిగూడలోని బంధన్ పంక్షన్‌హాలులో సోమవారం వంతెన నిర్మాణ పోరుబాట కమిటీ సమావేశం గౌరవ అధ్యక్షులు మారం లక్ష్మారెడ్డి అధ్యక్షతన జరిగింది. మున్సిపల్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, సీనియర్ సిటిజన్లు, రిటైర్డ్ ఉద్యోగులు, విద్యార్థి, యువజన, స్వచ్ఛంధ, వర్తక సంఘాల సభ్యులు హాజరై తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. వంతెన నిర్మాణ పనులకు తవ్విన పిల్లర్ గుంతలో ప్రమాదవశాత్తు పడ్డ ఘట్‌కేసర్‌కు చెందిన రాంపల్లి జితేందర్‌గౌడ్ చనిపోవడంతో ఆయన ఆత్మకు శాంతి కలగాలని ఇక నిముష ం మౌనం పాటించారు. ఈసందర్భంగా అన్ని వర్గాల నుంచి చర్చించి పలు తీర్మాణాలను ఏకగ్రీవంగా ఆమోదించారు. ఆర్ఓబీ సమస్య పరిష్కారానికి మారం లక్ష్మారెడ్డి అధ్యక్షతన కమిటీని ఏర్పాటు చేయాలని, వంతెన పనులు త్వరగా పూర్తి చేసేలా అధికారులపై ఒత్తిడి తేవాలని, స్థానిక ఎమ్మెల్యే, ఎంపీ, జిల్లా కలెక్టర్, మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ ఇంచార్జ్‌లను కలిసి వంతెనకు అవసరమైన నిధులు విడుదల చేసేలా వినతిపత్రాలు అందజేయాలని, వంతెనలో ఇండ్లు, స్థలాలు కోల్పోతున్న నిరా వ్రాసితులకు తగిన నష్ట పరి హారం చెల్లించాలని, ఏకగ్రీవంగా తీర్మాణాలు చేశారు. ఈసమావేశంలో మున్సిపల్ వైఎస్‌చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, మాజీ ఎంపిపిలు బండారి శ్రీనివాస్‌గౌడ్, ఏనుగు సుదర్శన్‌రెడ్డి, మాజీ ఎంపిటిసిలు మేకల నర్సింగ్‌రావు, దీకొండ రఘు, కౌన్సిలర్లు చందుపట్ల వెంకట్‌రెడ్డి, బండారి అంజనేయులు, బేతాల నర్సింగ్‌రావుతో పాటు అన్ని వర్గాల ప్రజలు పాల్గొన్నారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం వరకు వెళ్లి కమీషనర్‌ను కలిసి ఆర్ఓబీ నిర్మాణ స్థలానికి వెళ్లి పరిశీలించగా ఫుట్‌పాత్‌ల ఆక్రమణలను తొలగించే పనులు చేపట్టారు.



కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం అందజేస్తున్న ఎంసిపిఐయూ నాయకులు.

## ప్రజల నివాసాలకు ఇచ్చిన నోటీసులను ఉపసంహరించుకోవాలి

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదరాబాద్, జులై 15 ప్రభాతవార్త :** ముజఫర్ అహ్మద్ నగర్‌లో ప్రజల నివాసాలకు ఇచ్చిన నోటీలసులను ఉపసంహరించుకోవాలని ఎంసిపిఐ(యూ) గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి, వర్గ సభ్యులు ఇస్లావత్ దశరథ్ నాయక్ అన్నారు. రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం మియాపూర్ పరిధిలోని ముజఫర్ అహ్మద్ నగర్‌లో 35 సంవత్సరాల నివాసం ఉంటున్న పేద ప్రజలైన్లకు ఇచ్చిన నోటీసులను ఉపసంహరించుకోవాలని ఎంసిపిఐయూ గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి వర్గ సభ్యులు శేరిలింగంపల్లి ఎమ్మార్వోకి కొంగరకలాన్‌లోని రంగారెడ్డి జిల్లా కలెక్టర్, జిల్లా జాయింట్ కలెక్టర్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...మియాపూర్ 100 సర్వే నంబర్‌లోని ముజఫర్‌లోని అహ్మద్ నగర్‌లో 35 సంవత్సరాలుగా నివాసాలు ఏర్పచుకుని ఎంసిపిఐయూ ఆధ్వర్యంలో కనీస మౌళిక వసతులు కల్పించాలని ప్రభుత్వాలు చట్టబద్దత చేయాలనే విజ్ఞప్తుల మేరకు ఆనాటి పురపాలక సంఘం నేటి జిహెచ్ఎంసి, జలమండలి, రెవెన్యూ అధికారులు అలాగే ప్రజల ఓట్లతో గెలిచిన ప్రజా ప్రతినిధులు ఇంటి నంబర్లు రోడ్లు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఇంటింటికి మంచినీటి సౌకర్యం వీధి దీపాలు లాంటి అనేక మౌళిక వసతులు కల్పింలన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలతో అరకొర జీవితాలను కొనసాగిస్తూ సంవత్సరాల తరబడి నిలువ నీడ ఏర్పాటు చేసుకున్న బడుగు బలహీన వర్గ ప్రజలకు రెవెన్యూ హెచ్ఎండిఏ అధికారులు నోటీసులు ఇవ్వడం సమంజసం కాదని అన్నారు. మియాపూర్ పరిధిలోని అనేక సర్వే నంబర్లలో ప్రభుత్వ భూములను భూ బకాసురులు రాజకీయ నాయకుల అండదండలతో కబ్జాలు చేసి భవన అంతస్తులు కడుతున్నారని ఎంసిపిఐయూ అనేకసార్లు విజ్ఞప్తులు చేసిన పట్టింపులేని అధికారులు ముజఫర్ అహ్మద్ నగర్‌లో సంవత్సరాల తరబడి నివాసాలు ఉంటున్న వారికి నోటిసులను వెంటనే ఉపసంహరించుకుని వారి నివాసాలకు చట్టబద్దత కల్పించాలని వారు వినతి పత్రంలో డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంసిపిఐయూ గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శివర్గ సభ్యులు కుంభం సుకన్యతాండ్ర, కళావతి, పల్లె మురళి, అంగడి పుష్ప, వి.తుకారాం నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల డిమాండ్‌లు పరిష్కరించాలని దీక్ష



మండల కార్యాయం అవరణలలో రిలేదీక్షలు చేపట్టిన కార్మికులు

**కందుకూరు, జులై 15, ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న మధ్యాహ్న భోజనకార్మికుల న్యాయమైన డిమాండ్ లను వెంటనే పరిష్కరించాలని కోరుతు కార్మికులు సిఐటియు అద్వర్యంలో రిలేదీక్షలు చేపట్టారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయం ఎదుట సిఐటియు నాయకులు బుట్టి బాలరాజ్ నాయకత్వంలో కార్మికులు దీక్షకు దిగారు. ఈ సందర్బంగా సిఐటియునాయకులు బుట్టి బాలరాజ్ మాట్లాడుతు ప్రభుత్వ లక్ష్యాలను నెరవేరుస్తు సమయానుకూలంగా పాఠశాల విద్యార్థులకు మద్యాహ్న బోజనం అందిస్తున్న కార్మికులకు నెలల తరబడి జీతాలు రావడం లేదని విద్యార్థులకు వండిపెట్టె కూరగాయలు గుడ్లకుసంబందించి ప్రభుత్వం నుండి రావలసిన పెండింగ్ బిల్లులు నెలల తరబడి రావడం లేదని వాపోయారు. ఈ విషయంలో కార్మికులు అధికారులకు విన్నవించినా స్పందన లేకుండా పోయిందని ఇది ప్రభుత్వ నిర్లక్షవైఖరికినిదర్శానమని కార్మికుల పట్లప్రభుత్వాలకు చిత్తశుద్ధి లేకుండా పోయిందని అవేదన వ్యక్తం చేశారు. గతంలో బిఅర్ఎస్ ప్రభుత్వం మద్యాహ్న బోజన కార్మికుల పట్ల నిర్లక్షంగా వ్యవహరిస్తుందని కార్మికులు చేపట్టిన నిరసనలకు సంఘీభావం తెలిపిన కాంగ్రేస్ పార్టీ తమ ప్రభుత్వంఅధికారంలోకి వస్తే మద్యాహ్న బోజన కార్మికుల న్యాయమైన డిమాండ్‌లను పరిష్కరిస్తామని కార్మికులకు ప్రతి నెల రూ 10 వేలు ఇస్తామని పేర్కొన్న కాంగ్రేస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఎనమిది నెలలు కావస్తున్నా కార్మికుల సమస్యలను గాలికి వదిలేసిందని అవేదన వ్యక్తం చేశారు. కార్మికులకు మద్యాహ్నబోజన కార్యక్రమం భారంగా మారిందని ఇప్పటికే అప్పు లపాలైనారని వడ్డిలు చెల్లించలేని పరిస్తితులు దానివలన కుటుంబాలు చిన్నాబిన్నం అయ్యే పరిస్తితులు ఏర్పడ్డాయన్నారు. ఇప్పటికైనా ప్రభు త్వం చొరవచూపి ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న బొజనకార్మికుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమస్యకు పరిష్కారం చూపకుంటే ఉద్యమాన్ని ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలోకార్మిక సంఘం మండల అధ్యక్షులు కళ్యాన్‌కార్ శ్రీనివాస్, కార్యదర్శి ప్రభావతి, నాయ కులు క్రిష్ణ, లలిత, మంగ, భాగ్యలక్ష్మి అలివేలు, శారద, శంకరమ్మ, అశ్విని, ప్రమీల, తదితరులు పాల్గొన్నారు.

## ఎలక్ట్రానిక్ విదేశీ సిగరెట్లు స్వాధీనం

**-పాన్ షాపు నిర్వహకునిపై కేసు**

**ఘట్‌కేసర్, జూలై 15, ప్రభాతవార్త:** అక్రమంగా ఎల క్ట్రానిక్, విదేశీ సిగరెట్లను విక్రయిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఘట్‌కేసర్ సీఐ సైదులు తెలిపారు. ఘట్‌కేసర్ మున్సిపల్ కొండాపూర్ రోడ్డులోని జగదాంబ థియేటర్ పక్కన పాన్ షాప్‌లో ఎలక్ట్రానిక్, విదేశీ సిగరెట్లు అమ్ముతున్నారని సమాచారం రావడంతో ఘట్‌కేసర్ పోలీసులు తనిఖీ చేశారు. ఇడబ్ల్యుఎస్‌కాలనీకి చెందిన షాపు నిర్వహకుడు షేక్‌కైసర్ (26) అదుపులోకి తీసుకొని సిగరెట్లను స్వాధీనం చేసుకున్నారు. వింగ్ కింగ్ సైజ్ సిగరెట్లు 14 పెట్టెలు, ఏ-10 సిగరెట్లు 18 పెట్టెలు, మండ్ గ్రీన్ ఆపిల్ సిగరెట్లు 9 పెట్టెలు, మండ్ వాటర్‌మెలెన్ సిగరెట్లు 5 పెట్టెలు, మండ్ గ్రేప్ సిగరేట్లు 3 బాక్సులు దొరికాయని వాటిని సీజ్ చేసి షేక్‌కైసర్‌పై ఎస్ఐ శేఖర్ కేసు నమోదు చేసినట్లు ఘట్‌కేసర్ సీఐ సైదులు తెలిపారు. ఫారెన్ బ్రాండె సిగరెట్లతో పర్యావరణ, ప్రజలకు ప్రమాదకరమైన వ్యాధులు సంక్రమించే అవకాశం ఉందని ఇలాంటి సిగరెట్లు నిషేధించినప్పటికి అమ్మడం నేరమని ఆయన పేర్కొన్నారు.

## డంపింగ్ యార్డును పరిశీలించిన మున్సిపల్ చైర్మన్

**గజ్వేల్ టౌన్, జూలై 15 (ప్రభాతవార్త):** గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని డంపింగ్ యార్డును మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి సోమ వారం పరిశీలించారు. ఈ సందర్భంగా రాజమౌళి మాట్లాడుతూ హరిత హారంలో భాగంగా నాటిన మొక్కలను కాపాడుకునే బాధ్యత మనదే అన్నారు. తడిచెత్త, పొడిచెత్తను పరిశీలించి పలు సూచనలు చేశారు. అలాగే 6వ వార్డు సంగుపల్లిలో మురికికాల్వ సమస్యను పరిశీలించి వెంటనే మరమ్మతు చేయాలని మున్సిపల్ ఏఈని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నర్సయ్య, 6వ వార్డు కౌన్సిలర్ బబ్బూరి రజితగౌడ్, ఏఈ శ్రీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.